
www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 1 | సంచిక: 278 | గురువారం, 5 మార్చి, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 1 | ISSUE : 278 | THURSDAY, MARCH 5, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## వేట్లపాలెం బాధితులకు అండగా ఉంటాం



- ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

2 లో..

# ఇరాన్ యుద్ధనౌకపై దాడి

## 87 మంది దుర్మరణం

- హిందూ మహాసముద్రంలో సబ్‌మెరైన్‌తో అమెరికా ఎటాక్
- నౌకలో మొత్తం 180 మంది సిబ్బంది
- 32 మందిని రక్షించిన శ్రీలంక
- మిగిలిన వారు గల్లంతు
- విశాఖ నుంచే వెళ్తున్న ఐరిస్ దేవా నౌక





ఇరాన్-ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య తీవ్రస్థాయిలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ హిందూ మహాసముద్రంలో ఇరాన్ యుద్ధనౌకపై అమెరి కా జలాంతర్గామి చేసిన దాడిలో 87 మంది మృతిచెందినట్టు రాయిటర్స్ మీడియా తెలిపింది. మృతుల సంఖ్య పెరిగే అవకాశమున్నట్టు తెలుస్తోంది. ప్రమాదాని కి గురైన సమయంలో ఆ నౌకలో మొత్తం 180 మంది సిబ్బంది ఉన్నట్టు సమాచా రం. శ్రీలంక చేపట్టిన సహాయక చర్యల్లో భాగంగా ఇప్పటివరకు 32 మందిని రక్షిం చగా.. గల్లంతైన మిగిలిన వారి ఆచూకీ తెలియాల్సి ఉంది. పశ్చిమాసియలో ఉద్రిక్త తల నేపథ్యంలో శ్రీలంక దక్షిణ తీరానికి సమీపంలో జరిగిన ఈ ఘటన ప్రస్తుతం అంతర్జాతీయంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఇరాన్‌కు చెందిన ఐఆర్ఐఎస్ దేనా అనే ఈ యుద్ధనౌక కొన్ని వారాల క్రితం.. భారత్‌లోని విశాఖపట్నంలో జరిగిన 'మిలాన్-2026' విన్యాసాల్లో పాల్గొని తిరిగి వెళ్తుండగా ఈ దాడి జరిగినట్లు తెలుస్తోంది. అయితే.. ఈ ఘటనలో ఎంతమంది మరణిం చారనే విషయాన్ని అమెరికా అధికారికంగా వెల్లడించనప్పటికీ.. ఆ దేశ రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సేత్ తామే ఈ దాడిచేసినట్టు ధ్రువీకరించారు. రెండో ప్రపంచ యుద్ధం త ర్వాత ఓ శత్రు దేశానికి చెందిన మిగతా 2లో..



# ఐపీఎస్‌ల సంఖ్య పెంచండి

- పెరుగుతున్న జనాభా, హైదరాబాద్ విస్తరణతో తెలంగాణకు మరింత మంది ఐపీఎస్‌లు అవసరం
- వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు ఇవ్వండి
- కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు సీఎం రేవంత్ విజ్ఞప్తి
- మావోయిస్టుల అంశంపై నివేదిక అందజేసిన ముఖ్యమంత్రి
- తెలంగాణ ఈగల్ టీమ్‌ను మరింత బలోపేతం చేయాలని అమిత్ షా సూచన

న్యూఢిల్లీ: తెలంగాణ రాష్ట్రానికి అదనంగా ఐపీఎస్‌లను కేటాయించాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. పెరిగిపోతున్న సైబర్ నేరాలు, డ్రగ్స్, వైట్ కాలర్ నేరాలను అరికట్టడం, శరవేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్, పెరుగుతున్న జనాభా, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పునర్వ్యవస్థీకరణ, కొత్తగా ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ఏర్పాటు నేపథ్యంలో తెలంగాణకు మరింత మంది ఐపీఎస్ అధికారులు అవసరమని వివరించారు. బుధవారం ఢిల్లీలో అమిత్ షాతో ఆయన నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి, డీజీపీ శివధర్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ అదనపు డీజీపీ విజయ్‌కుమార్, ఎస్ఐబీ ఐజీపీ బి.సుమతి సుమారు గంటన్నర పాటు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణకు సంబంధించిన పలు కీలక భద్రతా అంశాలు, పోలీస్ విభాగం బలోపేతం, మావోయిస్టుల అంశంపై చర్చించారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత 2016లో మొదటిసారి ఐపీఎస్ క్యాడర్ రివ్యూ జరిగిందని, 2021లో జరగాల్సిన రివ్యూ ఆలస్యంగా 2025లో జరిగిందని.. ఆ సమయంలోనూ ఏడుగురు ఐపీఎస్‌లను మాత్రమే మిగతా 2లో..



## సీఎం మేనల్లుడికీ అధికార్ల సాగిలా..

- నియోపాలిస్‌లో ఆయన గ్యాంగ్ అక్రమ మైనింగ్
- 17 ఎకరాల హెచ్ఎండీఏ భూమి వారికెట్లా కట్టబెడ్తరు?
- కాగితం మీద పదెకరాల లీజు.. 17 ఎకరాల్లో తవ్వకాలు
- మీడియాతో చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు

2 లో..

## రాజ్యసభకు వేం నరేందర్‌రెడ్డి పేరు ఖరారు



2 లో..

# ఎల్లంపల్లి పరిహారంపై హైకోర్టు సీరియస్



- అధికారుల వివరణ కోరిన ధర్మాసనం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 4: శ్రీపాద సాగర్ ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వాసితుల కష్టాలపై హైకోర్టు స్పందించింది. రెండు దశాబ్దాలు గడుస్తున్నా పరిహారం అందకపోవడంపై విచారణ చేపట్టిన ధర్మాసనం, రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం చేగ్యం గ్రామానికి చెందిన 126 కుటుంబాలు 20 ఏళ్లుగా పునరావాసం కోసం ఎదురుచూస్తున్నాయి. తొలుత రూ.58 కోట్ల పరిహారం ఇస్తామని జీవో జారీచేసిన అప్పటి ప్రభుత్వం, ఆ తర్వాత దాన్ని రూ.28కోట్లకు, ఇప్పుడు ఏకంగా రూ.18 కోట్లకు తగ్గించిందని పిటిషనర్లు ఆరోపించారు. వాదనలు విన్న జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించింది. పరిహారం చెల్లించకపోవడంపై వివరణ ఇవ్వాలని నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి, జిల్లా కలెక్టర్, భూసేకరణ అధికారులకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.




## ప్రాజెక్టుల భూసేకరణకు

# రూ.5 వేల కోట్లు

- సింగూరు ఆనకట్ట రక్షణకు ప్రాధాన్యం
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

2 లో..




# నువ్వా నేనా..?

- టీ20 వరల్డ్‌కప్ సెమీస్‌లో నేడు భారత్-ఇంగ్లండ్ ఢీ
- కీలక సమరానికి టీమిండియా సన్నద్ధం
- రాత్రి 7 గం. నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో

ముంబై: టీ20 వరల్డ్‌కప్‌లో భారత్.. మరో బిగ్ మ్యాచ్‌కు సిద్ధమైంది. గురువారం జరిగే సెమీస్‌లో బలమైన ఇంగ్లండ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. లీగ్ మ్యాచ్‌ల్లో ఎలాగోలా నెట్టుకొచ్చినా.. సూపర్-8లో దక్షిణాఫ్రికా చేతిలో ఓడడంతో టీమిండియా ఒక్కసారిగా ఒత్తిడికి గురైంది. కానీ, ఆ తర్వాత కొంతవరకు మెరుగైన నిర్ణయాలతో ముందంజ వేసింది. ముఖ్యంగా ఓపెనర్‌గా సంజూ శాంసన్‌ను తుది జట్టులోకి తీసుకోవడం వ్యూహాత్మకంగా కలసి వచ్చింది. శాంసన్ జట్టులోకి వచ్చి దశాబ్దంపైగానే అయింది. ఎన్ని అవకాశాలు ఇచ్చినా వ్యర్థం చేసుకొన్న శాంసన్.. ఎట్టకేలకు సత్తాచాటాడు. వెస్టిండీస్‌తో కీలక పోరులో చిరస్మరణీయ బ్యాటింగ్‌తో జట్టును సెమీస్ చేర్చాడు. నాకౌట్ మ్యాచ్‌లో శాంసన్ నుంచి జట్టు ఇదే తరహా ప్రదర్శనను మిగతా 2లో..



## భారత విద్యార్థులకు కెనడా

# స్కాలర్‌షిప్‌లు

- ఆ దేశ వర్సిటీల్లో చదివేవారిలో ఏటా 200 మందికి..
- రూ.921 కోట్లతో ఫండ్

2 లో..

సంపుటి: 1 సంచిక: 278 వార్త వేదిక సూర్య || గురువారం, 5 మార్చి, 2026 ||

# సీఎం మేనల్లుడికీ అధికార్ల సాగిలా..

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 4:**

రేవంత్‌రెడ్డి మేనల్లుడి మనుషులు నియోపొలిస్‌లో అక్రమ మైనింగ్ చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. మొబైల్ క్రషింగ్ ప్లాంట్‌కు మాత్రమే నిబంధనలుంటే ఫిక్స్‌డ్ క్రషింగ్ ప్లాంట్ పెట్టారని మండిపడ్డారు. అసలు హెచ్ఎండీఏకు చెందిన 17 ఎకరాల భూమిని సీఎం మేనల్లుడి అనుయాయులకు ఎలా ఫ్రీగా ఇస్తారని నిలదీశారు. యాక్షన్ ద్వారా ఎందుకు ఆ భూమిని కేటాయించలేదని ప్రశ్నించారు. తెలంగాణభవన్‌లో బుధవారం మీడియా ప్రతినిధులతో హరీశ్ ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ల్యాండ్ లీజుకిస్తే 6 నుంచి 7 శాతం ఫీజు కట్టాలని చెప్పారు. మేనల్లుడి అనుయాయులు రూ.60-70 కోట్లు ప్రభుత్వానికి ఎగ్గొడుతున్నారని తెలిపారు. లెటర్‌లో పది ఎకరాలు ఇస్తే 17 ఎకరాల్లో మైనింగ్ జరుగుతున్నదని మండిపడ్డారు. 17 లక్షల క్యూబిక్ మీటర్ల బండకు ఫీజు ఎగ్గొట్టారని, అకడ రెడీమిక్స్‌కు పర్మిషన్ లేదని చెప్పారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే మైనింగ్ కంపెనీకి పెనాల్టీ వేసిన అధికారులు దీనికి ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. మంత్రి పొంగులేటి సంస్థ రాఘవ కన్‌స్ట్రక్షన్ ఎలాంటి అనుమతులు లేకుండా రాజేంద్రనగర్‌లో మైనింగ్ దందా నడుపుతున్నదని, నిజనిర్ధారణ కోసం బీఆర్ఎస్ బృందం గురువారం అక్కడికి వెళ్తుందని చెప్పారు. అక్రమ మైనింగ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను బీఆర్ఎస్ నేతలు అక్కడ ఆధారాలతోసహా ఇస్తారని చెప్పారు. పేలని బాంబు లేటి అక్రమ మైనింగ్ గురించి మంగళవారం మీడియాకు ఆధారాలతో వెల్లడిస్తే ఇప్పటివరకు ఎవరూ నోరెత్తలేదని ఎద్దేవాచేశారు. యంగ్ ఇండియా స్కూళ్ల నిర్మాణ టెండర్లను 5 శాతం అధిక రేటుకు కట్టబెడుతున్నారని, ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు త్వరలోనే బయటపెడుతానని చెప్పారు. రెండున్నరేండ్లు కావస్తున్నా కాంగ్రెస్ పాలనలో కనీస స్థిరత్వం లేదని హరీశ్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పాలన చేతగాక, తన అసమర్థతను అధికారుల మీదికి నెట్టేస్తున్నాడని విమర్శించారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను పూటకోసారి మారుస్తుంటే పాలనలో ఫలితాలు ఎలా వస్తాయని ప్రశ్నించారు. ‘ఇప్పటికే ఐదుసార్లు భారీ బదిలీలు జరిగినయ్. విభాగాధిపతులు సగటున 8 నెలలు కూడా పనిచేయడం లేదు. ఇది ప్రభుత్వమా లేక బదిలీల అంగడా?’ అని భగ్గుమన్నారు. విద్యుత్తు శాఖలో రెండేండ్లలో ఐదుగురు అధికారులు మారారని, దీనివల్ల శాఖ అతలాకుతలం కావడమే కాకుండా అవినీతిమయంగా మారిందని ఆందోళన వ్యక్తంచేశారు. కీలకమైన జీహెచ్ఎంసీ, సింగరేణి, మున్సిపల్, పాఠశాల విద్య, పంచాయతీరాజ్ వంటి కీలక శాఖల్లో నలుగురు నుంచి ఐదుగురు అధికారులను మార్చడం వల్ల పథకాల అమలు కుంటుపడిందని విమర్శించారు. అతి ముఖ్యమైన ఆరోగ్యశ్రీలో ఏకంగా ఎనిమిది మంది అధికారులు మారడం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటమే నని మండిపడ్డారు. ఒక కలెక్టర్‌కు జిల్లాపై అవగాహన రావడానికి కనీసం ఆరు నెలల సమయం పడుతుందని, ఆ సమయం కూడా ఇవ్వకుండానే కలెక్టర్లను మార్చడం వల్ల జిల్లాల అభివృద్ధి కుంటుపడిందని వాపోయారు. హైదరాబాద్‌కు గుండెకాయ వంటి రంగారెడ్డి జిల్లాలో ఇప్పటికే నలుగురు కలెక్టర్లు మారడమే ఇందుకు నిదర్శనమని విమర్శించారు. ‘ముఖ్యమంత్రి, మంత్రులకు నచ్చితే ఒకలా.. లేకపోతే మరోలా బదిలీలు చేస్తున్నరు. ఊ అంటే పోస్టింగ్.. ఆ అంటే బదిలీ అన్నట్టుగా సాగుతున్నది’ అని మండిపడ్డారు. లగచర్ల ఘటనలో హామీలు ఇచ్చిన వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను, ఆ హామీలు అమలు చేయాల్సి వస్తుందని బదిలీ చేయడం ప్రభుత్వ కక్షసాధింపు ధోరణికి పరాకాష్ట అని నిప్పులు చెరిగారు. రేవంత్‌రెడ్డి పాలనలో ఇప్పటి వరకు ఐదుసార్లు భారీగా ఉన్నతాధికారుల మార్పులు చేర్పులు జరిగాయని (2024 జనవరి 3, జూన్ 15, అక్టోబర్ 16, 2025 ఏప్రిల్ 27, 2026 ఫిబ్రవరి 25-26) తేదీలు సహా వివరించారు. విభాగాధిపతులు సగటున 6-8 నెలలు కూడా పని చేయడం లేదని చెప్పారు. రాష్ట్రంలో అత్యంత కీలకమైన విద్యుత్తు శాఖలో ఈ రెండేండ్ల కాలంలో ఐదుగురు (ప్రభాకర్‌రావు, రిజ్వీ, సుల్తానియా, రోనాల్డ్ రోస్, నవీన్‌మిట్టల్) అధికారులు మారారని, ఇది ఆ శాఖపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపిందని తెలిపారు. విస్తృతమైన ఈ శాఖను అర్థం చేసుకునేలోపే అధికారులను బదిలీ చేయడంతో ఆ శాఖ అతలాకుతలం కావడమే కాకుండా అవినీతి మయంగా మారిందని ఆందోళన వ్యక్తంచేశారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో విద్యుత్తు సంస్థల సీఎండీగా ప్రభాకర్‌రావు ఒక్కరే ఉన్నారని గుర్తుచేశారు. సింగరేణిలో కూడా నలుగురు అధికారులు (శ్రీధర్, బలరాం, కృష్ణభాస్కర్, జ్యోతి బుద్ధ ప్రకాశ్) మారారని చెప్పారు. సగటున ఆరునెలలకు ఒకరు బదిలీ అయ్యారని తెలిపారు. జీహెచ్ఎంసీలో కూడా నలుగురు (రోనాల్డ్ రోస్, ఆమ్రపాలి, ఇలంబర్తి, కర్ణన్) మారారని గుర్తుచేశారు. సమాచార ప్రజాసంబంధాలశాఖ (ఐఅండ్‌పీఆర్)లో కూడా నలుగురు (అశోక్‌రెడ్డి, హనుమంతరావు, హరీశ్, ప్రియాంక) మారారని చెప్పారు. బడ్జెట్‌లో ఈ శాఖకు రూ.16 కోట్లు కేటాయించారని, నిరుడు రూపాయి కూడా విడుదల చేయలేదని, ఇప్పుడు కూడా నేటికీ నిధులు విదిల్చలేదని తెలిపారు. పాఠశాల విద్యాశాఖలో నలుగురు (వాకాటి కరుణ, బుర్రా వెంకటేశం, శ్రీధర్, యోగితా రాణా), విద్యాశాఖ డైరెక్టర్లు ముగ్గురు (దేవసేన, నర్సింహారెడ్డి, నవీన్ నికోలస్) మారారని గుర్తుచేశారు. ఆరోగ్యశ్రీలో అత్యధికంగా ఎనిమిది మంది (విశాలాక్షి, క్రిస్టీనా, కర్ణన్, శివశంకర్, కర్ణన్, సంగీత సత్యనారాయణ, క్రిస్టీనా, ఉదయ్) అధికారులు మారారని, ఇలాగైతే వ్యవస్థ ఎలా నడుస్తుందని ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్లుగా నలుగురు (గౌతమ్, శశాంక, భారతి హోలికేరి, నారాయణరెడ్డి) మారారని గుర్తుచేశారు. రాష్ట్రంలో కీలకమైన, కేంద్రంతో సత్సంబంధా లు కలిగి ఉండాల్సిన పంచాయతీరాజ్ శాఖలో కూడా నలుగురు (అనితారామచంద్రన్, సృజ త, శృతి ఓఝా, దివ్యదేవరాజన్) కమిషనర్లు మారారని చెప్పారు. ఇలా ఆరునెలలకు ఒకరు చొప్పున మారితే కేంద్రం నుంచి నిధులు ఎలా వస్తాయని, అధికారుల సమన్వయం ఎలా కుదురుతుందని నిలదీశారు. మున్సిపల్ శాఖ లో ఐదుగురు (దానకిశోర్, లోకేశ్, ఇలంబర్తి, శ్రీదేవి, జయేశ్‌రంజన్), ఐటీశాఖలో ముగ్గురు (జయేశ్‌రంజన్, సంజ య్, రామకృష్ణారావు), రాష్ట్రానికి అత్యధిక రెవెన్యూ ఇచ్చే మైనింగ్‌శాఖలో ఆరుగురు డైరెక్టర్లు మారారని చెప్పారు. వాణిజ్య పన్నుల శాఖలో ఐదుగురు (క్రిస్టీనా, టీకే శ్రీదేవి, రిజ్వీ, హరిత, రఘునందన్‌రావు) కమిషనర్లు మారారని, నేషనల్ హెల్త్ మిషన్‌లో ముగ్గురిని మార్చారని తెలిపారు.

# ప్రాజెక్టుల భూసేకరణకు 5 వేల కోట్లు

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 4:**

రాష్ట్రంలో ప్రాజెక్టుల భూసేకరణకు రానున్న బడ్జెట్‌లో రూ.5 వేల కోట్లు కేటాయించనున్నామని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆ నిధులతో భూసేకరణను వేగిరం చేసి, ప్రాజెక్టుల పనులు చేపడతామన్నారు. జూన్ 2వ తేదీలోపు భూసేకరణను పూర్తి చేయాలనే సంకల్పంతో ఉన్నామని చెప్పారు. బుధవారం సచివాలయంలో వివిధ ప్రాజెక్టులపై ఆయన మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్కలతో విడివిడిగా సమీక్షలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డ్యామ్‌సేఫ్టీ ఆర్గనైజేషన్ సిఫారసుల ప్రకారం సింగూరు ఆనకట్ట రక్షణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పూర్వ మెదక్ జిల్లాకు సాగునీటితో పాటు హైదరాబాద్ జంటనగరాలకు తాగునీటిని అందించే సింగూరు కట్ట రక్షణ కోసం ప్రస్తుతం నీటి లోపల తనిఖీలు జరుగుతున్నాయన్నారు. మరమ్మతు పనులను వేగిరం చేస్తామని పేర్కొన్నారు. ములుగు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ సమీక్షిస్తూ.. భూసేకర ణ వల్లే ప్రాజెక్టులు ఆగిపోయాయని గుర్తించారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల భూసేకరణ అత్యంత ప్రాధా న్యం ఇస్తున్నామ ఆయన చెప్పారు. ఇక పాలెంవాగు ప్రాజెక్టు గేట్లు, రెగ్యులేటర్ సమస్యలను పరిష్కరించడానికి వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని తన ఓఎస్డీ భీంప్రసాద్‌ను మంత్రి ఆదేశించారు.

**రంగనాయకసాగర్ రిజర్వాయర్ కింద ఆయకట్టును స్థిరీకరించాలి: ఎంపీ చామల**

రంగనాయకసాగర్ నుంచి డీ-10 కెనాల్ కింద సిద్దిపేట జిల్లా కమలాయపల్లి, అర్జున్‌పట్ల, ఆకునూరు, జాలపల్లి, లింగాపూర్, ధూల్మిట్ట గ్రామాల పరిధిలోని 7 వేల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించాలని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మంత్రి ఉత్తమ్‌ను కలిసి వినతిపత్రాన్ని అందించారు. వేసవిలో చెరువులకు నీటిని సరఫరా చేసి, సాగునీటిని అందించాలని, శాశ్వత నీటి కేటాయింపు కోసం జీవో జారీ చేయాలని కోరారు.

**14న హుజూర్‌నగర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి**

సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో ఈ నెల 14న సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించనున్నట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని ఫణిగిరిగట్టు వద్ద నిర్మాణంలో ఉన్న మోడల్ కాలనీ ఇళ్లను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోడల్‌కాలనీలో మొత్తం 2వేల ఇళ్లు ఉండగా, తొలివిడతగా 1,000ఇళ్లను సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

## వేట్లపాలెం బాధితులకు అండగా ఉంటాం

**అమరావతి, (వార్త వేదిక సూర్య)-మార్చి 4:**

కాకినాడ జిల్లా వేట్లపాలెం బాణసంచా పేలుడు ఘటనలో మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. బుధవారం అసెంబ్లీలో సంతాప ప్రకటన చేశారు. మృతులకు సంతాపం తెలుపుతూ సభ 2 నిమిషాలు మౌనం పాటించింది. ఈ దుర్ఘటనలో ఇప్పటివరకూ 26 మంది చనిపోయారని ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆరుగురు వేర్వేరు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారన్నారు. సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ పరిశ్రమకు గత ప్రభుత్వ హయాంలోనే లైసెన్సులు, అనుమతులు ఇచ్చారని చెప్పారు. ఈ సంస్థ నిబంధనలకు విరుద్ధంగా బాణసంచా తయారీ చేసిందని, కూలీలను పెట్టుకుందన్నారు. ఆర్డర్లు ఉన్నాయని బాణసంచా పెద్ద ఎత్తున తయారు చేసిందని, పరిమితికి మించి మందుగుండు సామగ్రి నిల్వ చేసిందని వెల్లడించారు. అన్ని జాగ్రత్తలూ తీసుకుని బాణసంచా తయారు చేయాలని, దురాశతో ఎక్కువ బాణసంచా తయారు చేయాలని ప్రయత్నించడమే ప్రమాదానికి కారణమైందని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కానివ్వబోమన్నారు.

# రాజ్యసభకు వేం నరేందర్‌రెడ్డి పేరు ఖరారు

నరేందర్ రెడ్డి పేరు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అధికారికంగా ప్రకటించడం ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామంగా భావించబడు తోంది. పార్టీ వ్యూహాత్మక కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో సామాజిక సమీకరణలు, ప్రాంతీయ సమతుల్యత, భవిష్యత్ రాజకీయ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.



**రాష్ట్ర నాయకత్వం పాత్ర**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతోనే ఈ ఎంపిక జరిగిందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. రాష్ట్రంలో నమ్మకస్తుడైన నాయకుడిగా వేం నరేందర్ రెడ్డికి గుర్తింపు ఉండటం ఈ ఎంపికకు బలం ఇచ్చింది.

**రాజ్యసభ ప్రాముఖ్యత**

సభ్యత్వం పార్టీకి జాతీయ స్థాయిలో బలం చేకూర్చే అవకాశం ఇస్తుంది. రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా పనిచేసిన నాయకుడిని ఢిల్లీలో ప్రాతినిధ్యం కల్పించడం వ్యూహాత్మకంగా చూస్తున్నారు.

**ప్రజలతో దగ్గర సంబంధం**

వేం నరేందర్ రెడ్డి గారు గ్రామీణ ప్రాంతాల్లో బలమైన పట్టు కలిగిన నాయకుడిగా పేరుపొందారు. ప్రజల సమస్యలను నేరుగా వినడం, తక్షణ స్పందన ఇవ్వడం ఆయన నాయకత్వ శైలిలో ప్రధాన లక్షణం. అభివృద్ధి లక్ష్యంతో రాజకీయాలు ఆయన అభివృద్ధి ప్రధాన అజెండాగా తీసుకుని రోడ్లు, తాగునీరు, విద్య, ఆరోగ్య రంగాల్లో మెరుగుదలకు కృషి చేశారు. స్థానిక అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా ప్రణాళికలు అమలు చేయడంలో చురుకుగా వ్యవహరించారు. కాంగ్రెస్ పార్టీ పట్ల నిబద్ధత, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయడం, పార్టీ బలోపేతానికి కృషి చేయడం ఆయన రాజకీయ స్థిరత్వాన్ని చూపిస్తుంది.

**యువతకు ప్రోత్సాహం**

యువత రాజకీయాల్లోకి రావాలని ప్రోత్సహించడం, స్థానిక స్థాయిలో నాయకత్వాన్ని అభివృద్ధి చేయడం ఆయన ప్రత్యేకతగా చెప్పవచ్చు. సమన్వయ నాయకత్వం, వివిధ వర్గాలను కలుపుకొని ముందుకు సాగడం, వివాదాలను చర్చల ద్వారా పరిష్కరించే విధానం ఆయన రాజకీయ పరిపక్వతను ప్రతిబింబిస్తుంది. మొత్తం మీద, వేం నరేందర్ రెడ్డి గారి రాజకీయ ప్రస్థానం ప్రజా సమస్యల పట్ల కట్టుబాటు, అభివృద్ధి దృష్టి, మరియు స్థిరమైన నాయకత్వంతో గుర్తింపు పొందింది.

**వ్యక్తిగత నేపథ్యం..**

"
**జననం:** మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలం, అర్పణపల్లి గ్రామం

**సామాజిక వర్గం:** రెడ్డి /రైతు కుటుంబ నేపథ్యం (ప్రజా వనరుల ఆధారంగా)

**రాజకీయ ప్రవేశం:** గ్రామ స్థాయి ప్రజా సమస్యలతో ప్రారంభం

**రాజకీయ ప్రయాణం**

స్థానిక స్థాయి రాజకీయాలు

జెడ్పిటిసి (ZPTC)గా పోటీ చేసి ఓటమి

స్థానిక స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి

ఎమ్మెల్యేగా విజయం

మహబూబాబాద్ నియోజకవర్గం నుండి శాస నసభ్యుడిగా ఎన్నిక. ఆ సమయంలో తెలంగాణలో ప్రాంతీయ భావజాలం బలంగా ఉండటం ఆయన రాజకీయ ఎదుగుదలకు తోడ్పడింది. ఆ కాలంలో తెలంగాణ రాష్ట్ర సమితి రాజకీయ ప్రభావం పెరుగడం తో నష్టం జరిగింది.

**నియోజకవర్గ పునర్విభజన ప్రభావం**

మహబూబాబాద్ నియోజకవర్గం ఎస్టీ రిజర్వ్‌గా మారటంతో అందువల్ల ఆయన వరంగల్ ఈస్ట్ నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. పునర్విభజన అనేక నేతల రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపింది ఇది నరేందర్ రెడ్డి రాజకీయ ప్రస్తావన పై కూడా పడినది.

**ఎమ్మెల్సీ పో:**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో (సభ్యుల కోటా) పోటీ

సంఖ్యా బలం లేమి కారణంగా ఓటమి

**రాజకీయ శైలి, ప్రభావం**

గ్రామీణ స్థాయిలో బలమైన వ్యక్తిగత పరిచయాలు. స్థానిక సమస్యలపై స్పందన. ఎన్నికల్లో గెలుపోటములను అనుభవించిన నాయకుడు

పార్టీ మార్పులు, కూటములు వంటి రాజకీయ వ్యూహాల్లో భాగస్వామ్యం.

**రాజ్యసభ ఎన్నికల నేపథ్యం..**

తెలంగాణ ఇద్దరు సీట్లు ఖాళీ కావడానికి ఎన్నికలు జరగనున్నాయి (మార్చి 16, 2026) పాత సభ్యుల నియామకం ముగియడం వల్ల కొత్త కొత్తవారికి అవకాశం రావడం పొరపాటి. కాగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇప్పటికే సీనియర్ నేత అభిషేక్ మానుస్ సింఘ్వి గారి పేరు ముందుగానే ఖరారు చేయగా, రెండో సీటు కోసం అంతర్గత పోటీ తీవ్రంగా సాగింది 16 మంది వరకు భాష వాపులు ఉండగా ప్రధానంగా మధుయాష్కి హనుమంతరావు లాంటి నేతల పేర్లు వెలుగులోకి వచ్చినవి అయినప్పటికీ మంచి సమన్వయంతో పార్టీలో పనిచేస్తూ ముఖ్యమంత్రి గారి సలహాదారులుగా ఉన్న ముఖ్యమంత్రి మిత్రుడు వేం నరేందర్ రెడ్డి గారికి ఫలాలు చేయడం జరిగింది,

**వేం నరేందర్ రెడ్డి ఎవరు?**

"వేంనరేందర్ రెడ్డి ఒక రాజకీయ నాయకుడు, మొదట తెలుగు దేశం పార్టీ (TDP) నుంచి రాజకీయ పయనం ప్రారంభించారు. తరువాత 2017లో కాంగ్రెస్‌లో చేరారు, అలాగే రేవంత్ రెడ్డి గారి మంచి మిత్రుడుగా మారినారు. ప్రస్తుతానికి ఆయన తెలంగాణ ముఖ్యమంత్రి సలహాదారు గా ఉన్నారు, ఇది క్యాబినెట్ హోదాలో పనిచేస్తున్నారు. రాష్ట్ర రాజకీయంగా ఆయన సీఎంకి రాజకీయ సలహాలను అందిస్తూ పార్టీ వ్యూహాలు, సంస్థాగత అంశాల్లో చేరినారు.

**ముఖ్య విశ్లేషణ-సీటు నిర్ణయంలో ప్రయోజనాలు/సవాళ్లు:**

పార్టీ వ్యూహాత్మక నిర్ణయంలో గుర్తింపు. కాంగ్రెస్ పార్టీ అగ్రస్థాయిలో దీర్ఘకాల సేవ, పార్టీ కోసం చేసిన కృషి, నాయకత్వాన్ని బట్టి ఎంపికలు చేయాలన్న వాదనలు ఉన్నాయి. ప్రత్యేకంగా సీనియర్లు, దేశవ్యాప్తంగా గుర్తింపు ఉన్న నేతలు ముందుకు రావాలని విభాగాలు చెబుతున్నాయి. సామాజిక/కుల సమీకరణం రాజ్యసభ సీటు టికెట్ ఇవ్వేటప్పుడు పార్టీ సాధారణంగా సామాజిక సమీకరణతో ఎంపిక చేసినట్టు స్పష్టమవుతుంది. ఇది స్ఫూర్తిగా ఎంపికలలో పాత్ర పోషిస్తుంది. ముఖ్యమంత్రి తన సన్నిహితుడైన నేతకు అవకాశం ఇవ్వాలన్నదీ, పార్టీతో పాత అనుబంధం, నమ్మకం ఉన్నందున అతని అభ్యర్థిత్వంపై విభిన్న అభిప్రాయాలున్నాయి. కానీ పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీస్తుందని స్పష్టం అవుతుంది. అంతిమ నిర్ణయం కేంద్ర నాయకత్వమే చేస్తుంది.

**రాజకీయ-ప్రభుత్వ పర్యావరణం**

రాజ్యసభ సీటు కేవలం వ్యక్తిగత అనుబంధానికి కట్టుబడి ఉండదు; అది పార్టీ వ్యూహం, సామాజిక-రాష్ట్రీయ రాజకీయ అవసరాలపై ఆధారపడుతుంది. పార్టీలో పెద్ద సంఖ్యలో అభ్యర్థులు ఉన్నందున, ప్రత్యేక వ్యక్తుల మద్దతు మాత్రమే తీర్మానాన్ని నిర్ధారించదు. వేంనరేందర్ రెడ్డి వంటి నేతకు రాజ్యసభ సీటు సూచించడంలో వ్యక్తిగత అనుబంధం, రాజకీయ అనుభవం ప్రాధాన్యత కలిగి ఉన్నప్పటికీ, పార్టీ అధిష్ఠానం, సామాజిక సమీకరణాలు, పార్టీ వ్యూహాధిష్ఠానం ప్రధాన నిర్ణేతలుగా ఉంటాయి. కాబట్టి ఆయనకు సీటు రావడం అనేది ఒక అవకాశంగా భావించవచ్చు. కానీ ఆయన ఖచ్చితంగా ఎంపికకడలో నమ్మిన ఎన్నికుదారుడని స్పష్టం చేయడం లేదు.

**కాంగ్రెస్ శ్రేణులు ఉత్తేజం**

వేం నరేందర్ రెడ్డి పేరు కరారైన నేపథ్యంలో మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ వర్గాలలో ఉత్సాహం, ఆనందం వ్యక్తమవుతున్నట్లు సమాచారం. వేం నరేందర్ రెడ్డి పేరు ఖరారు కావడం స్థానికంగా పార్టీ శ్రేణులకు పెద్ద ఊరటగా భావిస్తున్నారు. దీర్ఘకాలంగా పార్టీకి సేవలందించిన నాయకుడిగా ఆయనకు ఉన్న గుర్తింపు, ముఖ్యంగా మహబూబాబాద్ ప్రాంతంలో ఆయనకు ఉన్న వ్యక్తిగత నాయకులకు పట్టును దృష్టిలో ఉంచుకుంటే ఈ నిర్ణయం వ్యూహాత్మకంగా కూడా కీలకమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక మహబూబాబాద్ నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేస్తూ సమావేశాలు, సంబరాలు నిర్వహిస్తున్నారని సమాచారం. స్థానిక నాయకత్వం కూడా ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ఇది జిల్లాకు మరింత ప్రాధాన్యత తీసుకురావొచ్చని అభిప్రాయ పడుతోంది.

**రాజకీయ పరంగా చూస్తే..**

జిల్లా స్థాయిలో కాంగ్రెస్ బలోపేతానికి ఇది సహకరించే అవకాశం ఉంది.

భవిష్యత్తు స్థానిక సంస్థల ఎన్నికలపై కూడా దీని ప్రభావం ఉండవచ్చు.

వర్గీయ రాజకీయాలకు కొంత వరకు ముగింపు పలికే ప్రయత్నంగా ఈ నిర్ణయాన్ని కొందరు చూస్తున్నారు.



గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్
సీనియర్ జర్నలిస్ట్

## ఐపీఎస్‌ల సంఖ్య పెంచండి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణకు కేటాయించారని అమిత్ షాకు సీఎం వివరించారు. మూడో క్యాడర్ రివ్యూను నిర్దేశిత సంవత్సరమైన 2026లోనే చేపట్టాలన్నారు. ప్రస్తుతం తెలంగాణలో 83 ఐపీఎస్ అధికారులు ఉన్నారని.. వారి సంఖ్యను 105కు పెంచాలని కోరారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను కేంద్ర మంత్రి దృష్టికి సీఎం రేవంత్ తీసుకెళ్లారు. ముఖ్యంగా ఈగల్ ఫోర్స్ కార్యకలాపాలు, సైబర్ నేరాలు, సైబర్ సవాళ్లను ఎదుర్కోవడంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోషిస్తున్న క్రియాశీలక పాత్రను వివరించారు. ఇక వెనుకబడిన జిల్లాల్లో అభివృద్ధి పనులకు కేంద్రం నుంచి అందాల్సిన సాయంపైనా చర్చ జరిగింది. ఈ మేరకు నిధులు ఇవ్వాలని అమిత్ షాను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

**మావోయిస్టుల అంశంపై సుదీర్ఘ చర్చ**

రాష్ట్రంలో మావోయిస్టుల అంశం, ప్రభుత్వం అనుసరించిన వ్యూహాలు, దక్కిన ఫలితాలు, మావోయిస్టుల లొంగుబాటు, పునరావాసం తదితర అంశాలపైనా అమిత్ షాకు రేవంత్‌రెడ్డి నివేదికను అందజేశారు. రాష్ట్రంలో గత రెండేళ్లలో గణనీయమైన మార్పులు వచ్చాయని, 591 మంది మావోయిస్టులు లొంగిపోయారని.. ఇది మంచి పరిణామమని అమిత్ షాకు సీఎం, పోలీసు ఉన్నతాధికారులు వివరించారు. తెలంగాణ నుంచి మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్నది కేవలం 11 మందేనని రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు కేంద్ర మంత్రికి వివరించారు. లొంగిపోయిన మావోయిస్టులు వెల్లడించిన భవిష్యత్ కార్యాచరణ వివరాలను అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ పోలీసులను కేంద్ర మంత్రి అమిత్‌షా అభినందించారు. ఆపరేషన్ కగార్‌కు మంచి సహకారం అందించారని, ఆపరేషన్ పూర్తయ్యే వరకు ఇలాగే కొనసాగాలని, మిగతా మావోయిస్టులు కూడా లొంగిపోయేలా చూడాలని చెప్పారు. తెలంగాణలో ఈగిల్ టీమ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఇక తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, బెంగాల్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్ తదితర మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల పోలీసులు, నాయకులు కూడా కేంద్ర హోంమంత్రితో భేటీ అయ్యారు.

## ఇరాన్ యుద్ధనౌకపై దాడి

(మొదటి పేజీ తరువాయి)

యుద్ధనౌకను అమెరికన్ సబ్‌మెరైన్ టార్పెడోతో ధ్వంసం చేయడం ఇదే తొలిసారని ఆయన పేర్కొన్నారు. శత్రువులకు ఎక్కడా రక్షణ లేదని నిరూపించడమే తమ లక్ష్యమని ఆయన హెచ్చరించారు. ఈ దాడికి సంబంధించిన దృశ్యాలను కూడా అమెరికా విడుదల చేసినట్టు సమాచారం. అమెరికా నావికాదళానికి చెందిన సబ్‌మెరైన్ నుంచి ప్రయోగించిన టార్పెడో ద్వారా దాడిచేసినట్టుగా పెంటగాన్ ప్రకటించింది. శ్రీలంకలోని గాలే నగరానికి సుమారు 44 నాటికల్ మైళ్ల దూరంలోని అంతర్జాతీయ జలాల్లో ఈ ఘటన చోటుచేసుకుంది. అయితే.. ఇరాన్ నౌక నుంచి అత్యవసర సంకేతాలు అందుకున్న వెంటనే శ్రీలంక నౌకాదళం స్పందించింది. గాలే సమీప సముద్ర జలాల్లోకి రక్షణ బృందాలు వేగంగా చేరుకుని సహాయక చర్యలు ముమ్మరం చేశాయి. ఇప్పటివరకు 32 మంది సిబ్బందిని రక్షించగా.. మిగిలిన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## టీ20 వరల్డ్‌కప్.. నేడు భారత్-ఇంగ్లండ్ ఢీ

(మొదటి పేజీ తరువాయి)

ఆశిస్తున్నా.. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ ఫామ్ కోల్పోవడం జట్టును ఆందోళనకు గురి చేస్తోంది. స్పిన్నర్ విల్ జాక్స్ రూపంలో అభిషేక్‌కు గండం పొంచి ఉంది. టోర్నీ ఆరంభంలో అదరగొట్టిన ఇషాన్ కిషన్.. తన ఐపీఎల్ హోంగ్రౌండ్‌లో మరోసారి మెరుపులు మెరిపించాల్సిన అవసరం ఎంతో ఉంది. అలాగే ముంబై ఇండియన్స్ ఆటగాళ్లు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, తిలక్ వర్మ తమ బ్యాట్లకు పనిచెప్పాలి. మిడిలార్డర్‌కు మార్చిన తర్వాత తిలక్ ప్రదర్శన ఆకట్టుకొంటోంది. అయితే, మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి పెద్దగా ప్రభావం చూపలేక పోతుండడం జట్టుకు మైనస్‌గా మారింది. వెస్టిండీస్, సౌతాఫ్రికా మ్యాచ్‌ల్లో అతడు భారీగానే పరుగులు సమర్పించుకొన్నాడు. బుమ్రా రాణిస్తున్నా.. మరో పేసర్ అర్ష్‌దీప్ బౌలింగ్‌లో నిలకడ లోపించింది. ఆరో బౌలర్‌గా శివం దూబేను సూర్య ఎలా వాడుకొంటాడో చూడాలి. గత మ్యాచ్‌లో ఆడిన జట్టును యథాతథంగా కొనసాగించే అవకాశం ఉండడంతో కుల్దీప్ మరోసారి బెంచ్‌కే పరిమితం కావడం ఖాయంగా కనిపిస్తోంది.

జట్లు (అంచనా)

భారత్: అభిషేక్ శర్మ, శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్, సూర్యకుమార్ (కెప్టెన్), తిలక్ వర్మ, హార్దిక్, శివం దూబే, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్, బుమ్రా, వరుణ్.

ఇంగ్లండ్: ఫిల్ సాల్ట్, బట్లర్ (వికెట్ కీపర్), బ్రూక్ (కెప్టెన్), బాకబ్ బెథెల్, టామ్ బాంటన్, కర్రాన్, విల్ జాక్స్, ఓవర్టన్, లియామ్ డాసన్, ఆర్చర్, ఆదిల్ రషీద్.

**భారత విద్యార్థులకు కెనడా స్కాలర్‌షిప్‌లు**

**ఆ దేశ వర్సిటీల్లో చదివేవారిలో ఏటా 200 మందికి..**

**రూ.921 కోట్లతో ఫండ్**

న్యూఢిల్లీ: కెనడా యూనివర్సిటీల్లో చదివే భారతీయ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించేందుకు ఆ దేశం భారీమొత్తంలో స్కాలర్‌షిప్ ఫండ్‌ను ప్రకటించింది. 100 మిలియన్ డాలర్ల (రూ.921.6 కోట్లు)తో ఈ నిధిని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించింది. కెనడా విద్యాసంస్థల్లో చదివే భారతీయ విద్యార్థుల్లో ప్రతిభ ఆధారంగా ఏటా 200 మందికి ఈ నిధి ద్వారా స్కాలర్‌షిప్స్ అందించనున్నట్లు వెల్లడించింది. ఈ ప్రోగ్రామ్‌కు ఎంపికైన విద్యార్థులకు కోర్సు పూర్తయ్యేవరకు చదువుకు అయ్యే పూర్తి ఖర్చులను చెల్లిస్తారు. ఈ నిధిని యూనివర్సిటీ ఆఫ్ టొరంటో నిర్వహిస్తుంది. కెనడా ప్రధాని మార్క్ కార్నీ భారత పర్యటన అనంతరం ఈ స్కాలర్‌షిప్పును ప్రకటించారు. ‘కెనడా-భారత్ టాలెంట్ అండ్ ఇన్నోవేషన్ స్ట్రాటజీ’లో ఈ ఉపకార వేతనాల నిధి ప్రధానమైందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ వ్యూహంలో భాగంగా భారత్‌లో రెండు దేశాల విద్యాసంస్థలు కలిసి మూడు ప్రాంతాల్లో హైబ్రిడ్ స్టడీ కేంద్రాలను ఏర్పాటు చేస్తాయి. వీటిల్లో శాస్త్రసాంకేతిక రంగం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై బోధన, అధ్యయనం ప్రధానాంశాలుగా ఉంటాయి. ఈ హైబ్రిడ్ స్టడీ సెంటర్ల ద్వారా కెనడా విశ్వవిద్యాలయాలు భారత్‌లో తమ కార్యకలాపాలు నిర్వహిస్తాయి. కార్నీ పర్యటన సందర్భంగా రెండు దేశాల విద్యా సంస్థల మధ్య 13 ఒప్పందాలు కుదిరాయి. ఐఐటీ తిరుపతి, ఐసర్-తిరుపతి భాగస్వామ్యంతో డల్హౌసీ యూనివర్సిటీ ఇన్నోవేషన్ క్యాంపస‌ను భారత్‌లో ఏర్పాటు చేయనున్నారు. యూనివర్సిటీ ఆఫ్ టొరంటో, మెక్‌గిల్ వర్సిటీల ఎక్స్‌లెన్స్ కేంద్రాలు కూడా మనదేశంలో ఏర్పాటు చేస్తారు.





# నేడు పద్మశాలి పురంలో పోచమ్మ దేవాలయ వార్షికోత్సవం

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 04 ( వార్త వేదిక సూర్య ) :**
మైలర్‌దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలి పురంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ దేవాలయ 8వ వార్షికోత్సవ వేడుకలు ఈ నెల 5వ తేదీ, గురువారం అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ప్రత్యేక అతిథిగా మాజీ కార్పొరేటర్ ప్రేమ దాస్ గౌడ్ హాజరుకానున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.
వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఉదయం 6 గంటలకు అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అనంతరం అత్యంత భక్తిశ్రద్ధలతో చండీ హోమం నిర్వహించ నున్నారు. కార్యక్రమం ముగిసిన అనంతరం మధ్యాహ్నం భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు.



## సీసీ రోడ్ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్

**సికింద్రాబాద్, మార్చి 04(వార్త వేదిక సూర్య)**
మోండా మార్కెట్ డివిజన్ శివాజి నగర్ పెరుమాళ్ ఆలయం నందు నూతనంగా నిర్మించబోయే సీసీ రోడ్ పనులను బుధవారం స్థానిక మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ వివిధ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... స్థానికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు అదేవిధంగా పనుల్లో నాణ్యతమైన విషయంలో రాజీపడకూడదాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్ తదితరులున్నారు.

## కుటుంబంతో ఆనందంగా రంగుల పండుగ జరుపుకున్న రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్



**మైలర్ దేవ్ పల్లి, మర్చి 04 ( వార్త వేదిక సూర్య ) :**
హోలీ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఉత్సాహభరిత వాతావరణంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి హోలీ వేడుకల్లో ఆనందంగా పాల్గొన్నారు. రంగుల పండుగగా ప్రసిద్ధి చెందిన హోలీ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో కలిసి పరస్పరం రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ ఉత్సాహంగా పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబటి శ్రీనివాస్ హోలీ పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో భేదాభిప్రాయాలను మరచి అందరూ కలిసిమెలిసి ఆనందంగా జీవించాలనే సందేశాన్ని హోలీ అందిస్తుందని తెలిపారు. యువత సమాజ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## హోలీ సంబరాల వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్



**సికింద్రాబాద్, మార్చి 04(వార్త వేదిక సూర్య)**
మారేడ్పల్లి డెక్కన్ క్లబ్ లోని మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాల వేడుకలు నిర్వహించారు. అనంతరం ఒక్కరి పై ఒకరు రంగులు చల్లుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...శాంతికి సౌభ్రతృత్వానికి ప్రతిక అన్ని వర్గాల ఏకం చేసే వేడుక ఈ రంగుల పండుగ హోలీ పండుగ హోలీ ప్రజల జీవితాలను సప్తవర్ణ శోభితం చేయాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలందుకి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్ తదితరులు పాల్గొన్నారు

## ఆమనగల్లు జాతరలో అపశృతి

**భారీగా తరలి వచ్చిన భక్తులు, తోపులాట**

**అగ్నిగుండంలో చిక్కుకున్న భక్తులు**

**పలువురికి గాయాలు**



**నల్లగొండ టౌన్, మార్చి 4 (వార్తా వేదిక సూర్య):**
నల్లగొండ జిల్లాలోని వేములపల్లి మండలం ఆమనగల్లులో నిర్వహిస్తున్న శ్రీపార్వతీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం వార్షిక జాతరలో అపశృతి చోటు చేసుకుంది. జాతరలో భాగంగా బుధవారం తెల్లవారుజామున అగ్నిగుండాల వేడుక నిర్వహించారు. భక్తులు అగ్నిగుండం దాటే క్రమంలో తోపులాట చోటు చేసుకుంది. జన సమ్మర్ధం పెరగడంతో కొందరు భక్తులు అదుపు తప్పి నిప్పులగుండంలో పడిపోయారు. ఈ ప్రమాదంలో పది మంది భక్తులకు గాయాలయ్యాయి. అక్కడే విధుల్లో ఉన్న పోలీసులు, జాతర నిర్వాహకులు వెంటనే అప్రమత్తమై అగ్నిగుండంలో పడ్డ వారిని బయటకు లాగి రక్షించారు. గాయపడిన భక్తులను సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉ న్నట్లు సమాచారం. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారులు సేకరిస్తున్నారు.



## డాక్టర్ పల్లె కిషోర్ కుమార్‌కు ఘన సన్మానం

**నల్లగొండ బ్యూరో, మార్చి 4 (వార్తా వేదిక సూర్య )**
మిర్యాలగూడ లో జన మైత్రి ఫౌండేషన్ కార్యాలయంలో మిర్యాలగూడ జనమైత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ రహ్మద్ షరీఫ్, మూడో వార్డు కౌన్సిలర్ పద్మ, 33 వ వార్డు కౌన్సిలర్ షేక్ సహారా బేగం 34, 35,వ వార్డు గాంధీనగర్ దైద స్వప్న, దైద సోమసుందరం ఆధ్వర్యంలో బంగారు నంది అవార్డు నాలుగోసారి తీసుకున్న సందర్భంగా డాక్టర్ పల్లె కిషోర్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ మాట్లాడుతూ..నాలుగోసారి నంది అవార్డు రావడం ఎంతో సంతోషకరం. పేదవారికి సహాయం చేయడానికి నా వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. డాక్టర్ మునీర్ కు, కౌన్సిలర్లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## సామరస్యానికి ప్రతీకగా హోలీ

**ఏర్వ సరిత మహేష్**



**మైలర్ దేవ్ పల్లి, మర్చి 04 (వార్త వేదిక సూర్య) :**
భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకురాలు ఏర్వ సరిత మహేష్ ఆధ్వర్యంలో మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ కాలనీలో హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని రంగుల పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్వ సరిత మహేష్ మాట్లాడుతూ హోలీ పండుగ సామరస్యానికి, స్నేహభావానికి ప్రతీక అని తెలిపారు. సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించేందుకు ఇలాంటి పండుగలు దోహదపడతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆనందంగా, సురక్షితంగా పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుష్ప, మహేశ్వరి, జ్యోతి, రచన, రాజేశ్వరి తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా హోలీ జరుపుకున్న పర్వతాల రాజేందర్



**మైలర్ దేవ్ పల్లి, మర్చి 4 (వార్త వేదిక సూర్య) :**
జంగమ్మెట్ నివాసంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పర్వతాల రాజేందర్ తన కుటుంబ సభ్యులతో కలిసి హోలీ వేడుకలను అత్యంత వైభవంగా జరుపు కున్నారు. రంగుల పండుగను పురస్కరించుకుని ఆయన తన , పిల్లలు మరియు ఆత్మీయులతో కలిసి రంగులు పూసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పర్వతాల రాజేందర్ మాట్లాడుతూ.. ఎన్ని బిజీ రాజకీయ కార్యక్రమాలు ఉన్న ప్పటికీ, పండుగపూట కు టుంబ సభ్యులతో గడపడం ఎంతో సంతోషాన్నిస్తుందని పేర్కొన్నారు. రంగుల కలయి క మన జీవితాల్లో ఐక్యతను, ప్రేమాభిమానాలను నింపు తుందని, ఈ హోలీ పండుగ అందరి ఇళ్లలో సుఖసంతోషాలు నింపాలని ఆయన ఆకాంక్షించారు.



# డిప్యూటీ మేయర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు




**నల్లగొండ బ్యూరో, మార్చి 4 (వార్తా వేదిక సూర్య )**
పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆమేర్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మిర్యాలగూడ రోడ్ లో విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మౌలానా బషీర్ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ..ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని, స్మార్ట్ సిటీగా అభివృద్ధి చెందేందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి కృషి చేస్తున్నరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో హిందూ, ముస్లింలు సోదర భావంతో ఎలాంటి సంఘవిద్రోహశక్తులకు తావివ్వకుండా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎంఏ. హఫీజ్ ఖాన్ మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, కార్పొరేటర్లు నదీమ్, హాజీ, ఎంఐఎం నాయకుడు మోయిన్, మధుసూదన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య, ప్రకాశం బజార్ వ్యాపారస్తులు ఇడుకుల నరసింహ, ఆంజనేయులు, శ్యామ్, నవీన్, వనమా అశోక్, అంజద్, నసీర్, మూవీస్, ఇసాక్, రియాజ్, అజ్జు, యూనుస్, ముసురఫ్, ఫర్హాన్, సైఫ్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయ నగర్‌లో ఘనంగా హోలీ సంబరాలు

**రంగుల కేరింతలతో సందడిగా మారిన వీధులు**

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 04 ( వార్త వేదిక సూర్య) :**
రాజేంద్రనగర్ నియోజకవర్గం, అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని మార్కండేయ నగర్‌లో హోలీ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. వసంత కాల ఆగమనానికి గుర్తుగా జరుపుకునే ఈ రంగుల పండుగను కాలనీవాసులందరూ ఐకమత్యంతో, ఉత్సాహంగా జరుపుకున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా కాలనీ ప్రజలందరూ ఒకరికొకరు రంగులు పూసుకుంటూ, శుభాకాంక్షలు తెలుపుకుంటూ సందడి చేశారు. హోలీ పాటల మధ్య చిన్నారుల కేరింతలు, నృత్యాలతో మార్కండేయ నగర్ వీధులన్నీ రంగులమయంగా మారాయి. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రముఖులు గద్దె కృష్ణ, పగిడిమర్రి సూర్యనారా యణ, కోట శ్యాం మాట్లాడుతూ.. హోలీ పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, మన మధ్య ఉన్న మనస్పర్థలను వీడి అందరూ సోదరభావంతో మెలగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వీడెం రమేష్, కుమార్, ఉడుత సురేష్, కోట పవన్ కుమార్, రావుల నవీన్, బాననోల శివ, గంజి విజయ్, శశి రాజ్, బాత్కువిజయ్ యాదవ్, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.




# లండన్‌లో ఎన్ఆర్ఐ బీసీ సెల్ అధ్యక్షుడు దూదిగామ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన

**నల్లగొండ బ్యూరో, మార్చి 4 (వార్తా వేదిక సూర్య )**
నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మన బీసీ రజక సామాజిక వర్గానికి చెందిన కుటుంబం పై పాశవిక దాడి చేసి 2 నెలల పసి పాప ప్రాణం తీసిన ఈ అగ్రకుల రెడ్ల ఆటవిక తీరుకు వ్యతిరేకంగా ఎన్ ఆర్ ఐ బీసీ సెల్ అధ్యక్షుడు దూదిగామ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో లండన్ మహా నగరంలోని వార్ మెమోరియల్ స్థలం, బేసింగ్ స్టోక్ వద్ద నల్ల బ్యాడ్జి ల తో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ సెల్ అధ్యక్షుడు దూదిగామ కిరణ్ కుమార్ మాట్లాడుతూ..ఈ దాడి దుర్మార్గమైనదని, హేయమైనదని అన్నారు. ఈ అనైతికమైన దాడి జరిగి ఇన్ని రోజులు అయినా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నదని, అగ్ర కులానికి కొమ్ము కాస్తున్నదని, దైవ దర్శనానికి వెళ్ళిన వారికి చావును ఇచ్చిన ఈ అగ్ర కుల పెత్తనం, అహకారం ఇంకా ఎన్ని రోజులు, దాడి జరిగిన తీరు ఆటవిక చర్య అని వారి పై ప్రభుత్వం కటిన చర్యలు తీసుకోవాలని కన్నెర్ర చేశారు. కన్న తల్లికి పుత్ర శోకాన్ని మిగిల్చిన వారిని సమాజం క్షమించదని, సమ సమాజ స్థాపనకు అంబేద్కర్, జ్యోతిరావు ఫూలే, సావిత్రి భాయి ఫూలే కలలు గన్న సమాజం కొరకు ప్రయత్నం చేస్తున్న దశలో ఇటువంటి దాడులు చేస్తే మన బహుజన వర్గాల చిచ్చర పిడుగులు అయి లేచి పదింతలు ఉద్యమం చేస్తారని ప్రభుత్వాలు గుర్తు చేసుకోవాలని, బీసీ లకు ప్రత్యేక రక్షణ చట్టం అమలుపరచాలని, వెంటనే ప్రభుత్వం ఈ ఘటనకు బాధ్యత వహించాలని వెంటనే బాధిత కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. చాకలి ఐలమ్మ వారసులమని, తస్మాత్ జాగ్రత్త బీసీ వ్యతిరేక ద్రోహుల్లారా, కబర్దార్ అన్నారు. బీసీ ఉద్యమ శిఖరం టైగర్ ఆర్. కృష్ణన్న నేతృత్వంలో బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు భవిష్యత్ లో ఉద్యమాన్ని ఉదృతం చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా బీసీ ఎన్ ఆర్ ఐ ఉద్యమ సహచరుడు జగదీష్ శ్యామల మాట్లాడుతూ.. సమాజ వ్యవస్థలో



కుల వివక్షత ఉన్నదని దానిని వెంటనే అణిచివేయడానికి ప్రతి ఒక్కరూ కంకనబద్ధులై కుల రక్కసి ని తరిమికొట్టాలని, కులం కంటే గుణం గొప్పదని, అందరూ సమ సమాజ స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో నాగరాజు తౌటం, దసరం అనిల్ కుమార్, హరినాథ్, వంశీ, శశిధర్, రవీంద్ర, కార్తీక్, మని సింగ్, రోహిత్, అమన్ సోనీ, అభి, చరణ్, అమీర్, అవినాష్, నిహారిక, సూర్య, ప్రవీణ్, మనీందర్, తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ యునైటెడ్ కింగ్డమ్ (టాక్) కి చెందిన బీసీ సోదరులు రవి ప్రదీప్ పులుసు, హరి గౌడ్, అశోక్ గౌడ్ దుసారి పాల్గొన్నారు.

# ఆలిండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్‌కు నల్లగొండ పోలీస్ కబడ్డీ క్రీడాకారిణి షైక్ నౌషీన్ ఎంపిక



నల్లగొండ టౌన్, మార్చి 4 (వార్తా వేదిక సూర్య)

నల్లగొండ పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న షైక్ నౌషీన్ ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ - 2026 మీట్‌కు ఎంపికయింది. జమ్మకశ్మీర్ లో ఈనెల 7నుంచి 13వ తేదీ వరకు జరిగే క్రీడా పోటీల్లో తెలంగాణ రాష్ట్ర పోలీస్ కబడ్డీ జట్టుకు కెప్టెన్ గా వహించనున్నారు. 4వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ - 2026 పోటీలు ఫిబ్రవరి 16 నుండి 21 వరకు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం మరియు సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించబడ్డాయి. ఈ క్రీడా పోటీలలో యాదాద్రి జోన్ జట్టు తరఫున కబడ్డీలో బంగారు పతకం సాధించగా, 3వ పోలీస్ స్టేట్ మీట్ తరఫున రజత పతకం సాధించారు. ఈ రెండు సందర్భాల్లోనూ జట్టుకు కెప్టెన్‌గా నాయకత్వం వహించి విశిష్ట ప్రతిభ కనబరిచారు. షైక్ నౌషీన్ ఇప్పటివరకు 20 సార్లు జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొని విశేష ప్రతిభ కనబరిచారు. అదేవిధంగా 3 సార్లు ఇండియన్ క్యాంప్స్‌లో పాల్గొని తన నైపుణ్యాన్ని మరింత మెరుగుపరుచుకున్నారు. 2025లో పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్ నగరంలో నిర్వహించిన ఆల్ ఇండియా పోలీస్ మీట్‌లో తెలంగాణ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి జట్టును విజయవంతంగా నడిపించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ గారు షైక్ నౌషీన్ ను అభినందిస్తూ, జమ్మూ కాశ్మీర్‌లో జరగనున్న ఆల్ ఇండియా పోలీస్ మీట్‌లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి మరింత గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు. జిల్లా పోలీస్ శాఖ తరఫున ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# చిరుమర్తి లింగయ్య వ్యాఖ్యలు నిరాధారం



నల్లగొండ టౌన్, మార్చి 4 (వార్తా వేదిక సూర్య)

నకిరేకల్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని చిట్యాల కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ పందిరి గీత పేర్కొన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రస్తుత ఎమ్మెల్యే వేముల వీరేశంపై సోషల్ మీడియాలో చేసిన ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండించారు. చిట్యాల మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, వరుస ఎన్నికల్లో ఓటములు ఎదుర్కొంటున్న కారణంగా తన రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు చిరుమర్తి లింగయ్య నిరాధారణ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో అనేక శిలాఫలకాలు అలంకారప్రాయంగా మిగిలిపోయాయని గుర్తుచేశారు. ప్రజాస్వామ్యంలో ఒక్క ఓటుతో గెలిచినా, ఎక్కువ మెజారిటీతో గెలిచినా అది గెలుపేనని స్పష్టం చేశారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి చట్టాలపై అవగాహనతో మాట్లాడాల్సిందిపోయి, గెలిచిన ప్రజాప్రతినిధులను తక్కువ చేసి మాట్లాడటం సమంజసం కాదని అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే వేముల వీరేశం మహిళలకు ప్రాధాన్యం ఇస్తూ చిట్యాల మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను మహిళలకు కేటాయించడం ఆయన మహిళా సాధికారతకు కట్టుబాటుని సూచిస్తుందని తెలిపారు. ఇలాంటి నాయకుడిపై ఆధారరహిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఊరుకోబోరని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, కనకదుర్గ ఆలయ చైర్మన్ ఆంజనేయులు, సీనియర్ నాయకులు పాటి నర్సిరెడ్డి, పాటి మాధవరెడ్డి, కౌన్సిలర్లు కోనేటి ఎల్లయ్య, కుక్కల శ్రీలత, మునగాల సందీప తదితరులు పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పాల్వాయి జానయ్యకు స్వచ్ఛంద సంస్థల ఘన సన్మానం



నల్లగొండ బ్యూరో, మార్చి 4 (వార్తా వేదిక సూర్య)

గత నెల 23 న జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) సూర్యాపేట జిల్లా మహాసభ లో ఎన్నికైన నూతన కమిటీ అధ్యక్షులుగా పాల్వాయి జానయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హార్షం వ్యక్తం చేసారు. సూర్యాపేట జిల్లా కేంద్రం రాజీవ్ నగర్ 22 వ వార్డు తన నివాసంలో లో పాల్వాయి జానయ్య ను బేతెస్థ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్, చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు,అజయ్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ & ప్రెసిడెంట్ ఇరుగు సంసోన్ లు ఘనంగా స్విట్స్,శాలువా, పూల బొకే తో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మారుమూల గ్రామం తుంగతుర్తి, మండలం కేతేపల్లి, నల్గొండ జిల్లా కు చెందిన పాల్వాయి జానయ్య అతి చిన్న వయసులో విలేకరి వృత్తి లో రానించాలనే కోరికతో సూర్యాపేట పట్టణమునకు వచ్చి చిన్న పత్రికలో సత్య పత్రిక,రక్షణ పత్రిక ,ఆంధ్ర ప్రభ, సూర్య, నేడు సూర్య సేన పత్రిక సంపాదకులుగా రానిస్తూ తెలంగాణ ప్రభుత్వం గుర్తింపు పొందిన సంగం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గా ఎన్నిక కావడం తన నిబద్దత, కృషి, పట్టుదల కు నిదర్శనం అనీ కొనియాడారు, ఇంకా భౌవిషత్ లో ఎన్నో పదవులు చేపట్టాలని ఆకాంక్షిస్తూన్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య హుజూర్నగర్ రీపోటర్ ఒగ్గు ఇస్సాకు, మనతెలంగాణ హుజూర్నగర్ రీపోటర్ డి. యస్. రాజు,పాల్వాయి అజయ్, పిడమర్తి కమల్ తదితరులు పాల్గొన్నారు.







# రంగులమయంగా రాజేంద్రనగర్

## తోకల శ్రీనివాస్ రెడ్డి నివాసంలో హోలీ సంబరాలు

మైలర్ దేవ్‌పల్లి, మర్చి 04 (వార్త వేదిక సూర్య) :

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో హోలీ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి నివాసంలో బుధవారం ఉదయం నుండే పండుగ వాతావరణం సంతరించుకుంది. నియోజకవర్గంలోని వివిధ మండలాలు, డివిజన్ల పరిధిలోని పారిశుధ్య కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి, శ్రీనివాస్ రెడ్డికి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే పారిశుద్ధ్య కార్మికులు తమ పనిని పక్కన పెట్టి, ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. నాయకులతో కలిసి రంగులు పూసుకుంటూ పండుగను ఆస్వాదించారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని రంగుల చల్లార్పులతో నివాస ప్రాంగణాన్ని సందడిగా మార్చేశారు. పరస్పరం రంగులు పూసుకుంటూ అందరూ ఐక్యతను చాటారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. హోలీ పండుగ మానవ సంబంధాల మధ్య ప్రేమానుబంధాలను పెంచుతుందని అన్నారు. జీవితంలోని బాధలను, ప్రతికూల ఆలోచనలను హోళికా మంటల్లో దహించి, సప్తవర్ణాలతో కొత్త జీవితాన్ని, ఆనందాన్ని పంచుకోవడమే ఈ పండుగ విశిష్టత. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి జరుపుకునే ఈ పండుగ సమాజంలో స్నేహభావానికి నిదర్శనం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# మణికొండ నెక్నంపూర్‌లో బీఆర్ఎస్ నాయకుల ఘన హోలీ వేడుకలు

మైలర్ దేవ్ పల్లి, మర్చి 04 ( వార్త వేదిక సూర్య) :

భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ, నెక్నంపూర్ డివిజన్ నాయకులు పవిత్రమైన హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. పరస్పరం రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందోత్సాహాల మధ్య వేడుకలు కొనసాగాయి. హిందూ సంప్రదాయంలో ప్రతి పండుగకు ఒక విశిష్టత ఉండి, పురాణ గాథలతో ముడిపడి ఉంటుంది. దేశవ్యాప్తంగా హిందువులు ప్రతి యేటా ఫాల్గుణ మాసంలోని శుక్ల పక్షం పౌర్ణమి తిథిన జరుపుకునే హోలీ పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా భావించబడుతుంది. కామ దహనం ద్వారా అహంకార, దుర్గుణాల నాశనాన్ని సూచిస్తూ, రంగుల పండుగగా సౌభ్రాతృత్వాన్ని, ఆనందాన్ని పంచే వేడుకగా హోలీ ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక భావాలతో పాటు స్నేహభావాన్ని ప్రతిబింబిస్తూ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో సుమనళిని, రేఖ, అందే లక్ష్మణ్ రావు, ఉపేందర్ రెడ్డి, షేక్ ఆరిఫ్, బిందు, దేవి ప్రియ, కుంభగల్లా ధనరాజ్, గుట్టమీది నరేందర్, జైరామ్, శ్రీధర్, భాను చందర్, ముత్తంగి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.





# తాడేపల్లిగూడెం, తణుకు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో జనరల్ కేటగిరిలో మద్యం బార్లు లాటరీ పద్ధతి ద్వారా కేటాయింపు

భీమవరం, మార్చి 4 (వార్తా వేదిక సూర్య)

జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన లాటరీ ప్రక్రియ భీమవరం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు బుధవారం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెంలో ఒకటి, తణుకులో ఒకటి మొత్తం రెండు మద్యం బార్లను జనరల్ కేటగిరీలో లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేసి కేటాయించడం జరిగింది. తాడేపల్లిగూడెం మద్యం బార్ కు లాటరీ పద్ధతి ద్వారా తాటికాయల వీరన్న ఎంపిక కాగా, రిజర్వ్ వన్ అండ్ టు అభ్యర్థులుగా జి.అయ్యప్ప, తిరుమల వెంకట నరసింహాచార్యులు ఎంపికకావడం జరిగింది. ఒకవేళ తాటికాయల వీరన్న నిర్ణీత ఫీజు చెల్లింపు చేయని పక్షంలో, వరుస క్రమంలో రిజర్వ్ అభ్యర్థులకు బార్లు కేటాయింపు జరుగుతుంది. తణుకు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఒక మద్యం బార్‌కు ఎం.దానారావు ఒక్కొరే నాలుగు దరఖాస్తులు వేయడంతో వారిని ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ అధికారి ఆర్.వి ప్రసాద్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్లు కె.బలరామరాజు, కళ్యాణ్ చక్రవర్తి, రమేష్, మణికంఠ రెడ్డి, స్వరాజ్యలక్ష్మి, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.










# అంగరంగ వైభవంగా శ్రీ రంగనాథ స్వామి రథోత్సవం

## రూ. 32 కోట్లతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు చర్యలు





వనపర్తి, మార్చి 4 (వార్తా వేదిక సూర్య)

వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రంగనాయక స్వామి ఆలయంతో పాటు, రహదారులు వసతి గృహాలు, రంగసముద్రాన్ని అభివృద్ధి పరిచి బోటింగ్ ఏర్పాటు చేసేందుకు, రంగసముద్ర నుంచి వచ్చే వరద వలన పంట కాలువలు కోసుకుపోకుండా ఉండేందుకు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారుశ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం బుధవారం నిర్వహించిన రథోత్సవ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి , వనపర్తి రాజవంశీయులు రాజా కృష్ణదేవరావు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఆలయంలో నుంచి పల్లకిలో ఊరేగింపుగా రథం వద్దకు చేర్చారు.అనంతరం రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి రథాన్ని లాగారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీరంగాపురం గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని.ఎంతో చరిత్ర కలిగిన ఈ ప్రాంతాన్ని రూ 5 కోట్లతో టూరిజం హబ్బుగా మార్చనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు.రూ. 2 కోట్ల రూపాయలతో ఆలయానికి సంబంధించిన ప్రధాన రహదారిని బాగు చేయనున్నట్లు ఆయన తెలిపారు.1 కోటి 50 లక్షల రూపాయలతో అతిథి గృహాలను అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. రూ. 24 కోట్ల రూపాయలతో నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో శ్రీ రంగనాయక సముద్ర వెనకాల ఉన్న పంట పొలాలలోని కాలువలను బలోపేతం చేసేందుకు కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దిలేటి వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, పెబ్బేర్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైట్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, శ్రీరంగపురం మండల నాయకులు శ్రీహరి రాజు, పెబ్బేరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# అధికార బలంతో అక్రమ కేసులు పెడితే భయపడం

## ప్రభుత్వానికి మిద్దెల ప్రేమ్ గౌడ్ హెచ్చరిక

## మధు అపార్ట్‌మెంట్ బాధితుల పక్షాన నిలిచినందుకే నాపై కక్షసాధింపు

## రోడ్డును ఆక్రమించి ఎమ్మెల్యే పార్కింగ్ స్థలం.. యంత్రాంగం ఎందుకు మౌనం?

## 12 ఏళ్లు గడిచినా వట్టేనాగులపల్లి నిర్వాసితులకు పట్టాలేవి?

మైలర్ దేవ్ పల్లి, మర్చి 04 (వార్త వేదిక సూర్య) :



మూసి సుందరీకరణ పేరుతో పేదల పొట్ట కొడుతున్న ప్రభుత్వం, ఆ బాధితులకు అండగా నిలుస్తున్న వారిపై అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గమని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మిద్దెల ప్రేమ్ గౌడ్ తీవ్రంగా ధ్వజమెత్తారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగీర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మధు అపార్ట్‌మెంట్ ప్రజలకు న్యాయం జరగాలని పోరాడుతుంటే, సహించలేని ప్రభుత్వం తనపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తోందని మండిపడ్డారు. పోలీసు వెరిఫికేషన్‌లో ఆ కేసులు నిలబడలేదని, న్యాయమే గెలిచిందని ఆయన స్పష్టం చేశారు. "ప్రజల కోసం జైలుకు వెళ్లడానికైనా సిద్ధమే తప్ప, అక్రమ కేసులకు లొంగిపోయే ప్రసక్తే లేదు అని భీష్మించారు. ఓల్డ్ కర్నూల్ రోడ్డు నుండి జలపల్లి వెళ్లే మార్గంలో ఎమ్మెల్యే పాత ఇంటికి సంబంధించిన పార్కింగ్ స్థలం ఏకంగా రోడ్డును ఆక్రమించి ఉందని ప్రేమ్ గౌడ్ ఆరోపించారు. సామాన్యుడి ఇంటిపై బుల్డోజర్లు పంపే ప్రభుత్వం, రోడ్డుపై ఉన్న ఎమ్మెల్యే పార్కింగ్ స్థలాన్ని ఎందుకు తొలగించడం లేదు? స్టేల వెనుక దాక్కుని అక్రమాలను కాపాడుకోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. వట్టేనాగులపల్లిలో భూములు కోల్పోయిన రైతులకు, పేదలకు పట్టాలు ఇస్తామని చెప్పి 10-12 ఏళ్లు గడుస్తున్నా నేటికీ పట్టాలు ఇవ్వకపోవడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. దశాబ్ద కాలంగా బాధితులను మోసం చేస్తున్న నాయకులను ప్రజలు ఎలా నమ్ముతారని ఆయన నిలదీశారు. 2009లో రాజకీయ ఉనికి కోసం ప్రకాష్ గౌడ్ నాగ జగన్నాథం కాళ్లు పట్టుకుని టికెట్ తెచ్చుకున్న చరిత్రను ఈ సందర్భంగా గుర్తు చేశారు. నాడు స్వార్థం కోసం పాకులాడిన వారు, నేడు ప్రజల కోసం పోరాడే వారిని విమర్శించడం హాస్యాస్పదమన్నారు. ప్రజలను ఇళ్లు ఖాళీ చేయించి రోడ్డున పడేయాలని చూస్తే సహించేది లేదని, బాధితుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని ప్రేమ్ గౌడ్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

# విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

## కేజీబీవీ విద్యార్థులకు సూచించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

వికారాబాద్, మార్చి 4 (వార్తా వేదిక సూర్య)

వికారాబాద్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) ను కలెక్టర్ దీపక్ తివారి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, వంట గది, బియ్యం, పప్పులు, గుడ్లు కూరగాయలు ఇతర ఆహార పదార్థాలను మెనును పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తేలుకున్నారు.మొత్తం ఎంత మంది విద్యార్థులు ఉన్నారు. ఉపాధ్యాయులు ఎంతమంది ఉన్నారని, హాజరు రిజిస్టర్లను తనికీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజు తింటున్న ఆహారంలో విటమిన్లు, ప్రోటీన్లు, కార్బోహైడ్రేడ్స్ ఏమి ఉన్నాయో లేదా రోజూ ఎంత పరిమాణంలో తీసుకోవాలి.. విద్యార్థులు వార్షిక పరీక్షలకు ఎలా సిద్ధం అవుతున్నారని ప్రశ్నించారు? ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని అన్నారు.ఈ సంవత్సరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను ప్రశ్నలు అడిగి ఆన్సర్స్ తెలుసుకున్నారు. ఈ సంవత్సరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు బాగా చదివి 100% ఉత్తీర్ణ త సాధించాలని విద్యార్థులకు సూచించారు. పదో తరగతి, ఇతర తరగతుల విద్యార్థులు ప్రతి సబ్జెక్ట్ కు సంబంధించి అన్ని పాఠాలు చదవాలి.. రాయాలి అని సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, లక్ష్యం నిర్దేశించుకొని ముందుకు వెళ్లాలని పిలుపు ఇచ్చారు. అనంతరం ఎన్నెపల్లిలోని రెండు అంగన్వాడీ సెంటర్లు సందర్శించారు. ఈ కార్యక్రమం లో కెజిబివి ప్రిన్సిపాల్ స్వరూప, ఎం ఇ ఓ, తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లాలో దారుణం.. నాటు తుపాకీతో కాల్పులు యువకుడు మృతి

చిత్తూరు, మార్చి 4 (వార్తా వేదిక సూర్య)

చిత్తూరు జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. తుమ్మదపాలెంలో కాల్పుల కలకలం రేగింది. సాయి కుమార్ అనే యువకుడిని మరో యువకుడు ఢిల్లీ నాటు తుపాకీతో కాల్చాడు. దీంతో సాయికుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడు ఢిల్లీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. స్థానికంగా సిసిటివి ఫుటేజులను పరిశీలిస్తున్నారు. మృతుడు, నిందితుడి మధ్య ఉన్న గత పరిచయాలపై ఆరా తీస్తున్నారు. త్వరగా కేసును చేధస్తామని పోలీసులు తెలిపారు.

# 14న సీఎం రేవంత్ సూర్యాపేట జిల్లాలో పర్యటన

**నల్లగొండ టౌన్, మార్చి 4 (వార్తా వేదిక సూర్య)**

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సూర్యాపేట జిల్లా పర్యటనకు రంగం సిద్ధమైంది. ఈ నెల 14వ తే దీన సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజక వ ర్గంలో పర్యటించనున్నారు. ఈ మేరకు అధికార యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమయింది. ముఖ్యమంత్రి తన పర్యటనలో భాగంగా హుజూర్నగర్ లోని రామస్వామి గుట్ట వద్ద 110 ఎకరాల్లో నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలనీని సీఎం ప్రారంభిస్తారని.. హుజూ ర్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్త మ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.



## రూ.126 కోట్ల వ్యయంతో నిర్మాణం

హుజూర్‌నగర్ సమీపంలోని రామస్వామిగుట్ట వద్ద రూ.125 కోట్ల వ్యయంతో (భూసేకరణ ఖర్చులు మినహా) నిర్మించిన ఈ గృహకాలనీ కొత్త పుంతలు తొక్కుతోంది. మొత్తం 110 ఎ కరాల విస్తీర్ణంలో 2,160 గృహాలు సింగిల్ బెడ్‌రూమ్ ఫ్లాట్లు నిర్మాణం పూర్తి చేసుకోగా ఆర్థికంగా వెనుక బడిన వర్గాలు, పేద కుటుంబాలు, గ్రామీణ కూలీలు, రైస్ మిల్ కార్మికులు లబ్ధిదారులుగా ఎంపికయ్యారు. మొదటి దశలో వెయ్యి మందిని ఎంపిక చేశారు. మోడల్ హౌసింగ్ కాలనీ ఆధునిక సదుపాయాలతో ని ర్మించబడిందని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. పారదర్శకంగా ఎంపికైన కుటుంబాలకు ఇ ళ్లు కేటాయించేందుకు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ఆధ్వ ర్యంలో ప్రత్యేక బృందం పనిచేస్తోందని వెల్లడించారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురి అయిన ప్రాజెక్ట్

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కాలంలో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉ న్నప్పుడు ఈ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, 2014లో బి ఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరు వాత ఈ ప్రాజెక్ట్ నిర్లక్ష్యానికి గురైందని మంత్రి మొత్తం కుమార్ రెడ్డి ఆరోపించారు. పను లు వేగంగా సాగుతున్న సమయంలో ప్రాజెక్ట్ నిలిచిపో యిందని, ప్రాంతం చెత్త మైదానంగా మారిన నేపధ్యంలో 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రాగానే ఈ ప్రా జెక్ట్‌కు మళ్లీ జీవంపోశామని మంత్రి పేర్కొన్నారు. ఎండోమెంట్స్ శాఖ నుంచి పూర్తి మార్కెట్ విలువ చెల్లించి, అన్ని చట్టబద్ధ అనుమతులతో ప్రభుత్వం భూమిని కొనుగో లు చేసి నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. లబ్ధిదారుల ఎంపికలో ఎ టువంటి అవకతవకలకు తావులే కుండా జాగ్రత్తలు తీసుకుంటున్నా మని మంత్రి వెల్లడించా రు. "అర్హత లేని ఒక్కరికి కూడా అవకాశం ఉ ండకూడదు. అత్యంత పేద కుటుంబాలకే ప్రాధాన్యమిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.

## ప్రారంభోత్సవానికి భారీ సన్నాహాలు

ఈ నెల 14న జరిగే ప్రారంభోత్స వానికి విస్తృత ఏర్పాట్లు జరుగు తున్నా యని, కాలనీ పరిసరాలను సుందరీకరిస్తూ ముఖ్యమంత్రి ప్ర సంగించేం దుకు ప్రత్యేక సభా వేదిక సిద్ధం చేస్తున్నారు. ప్రజలు, లబ్ధిదా రులు భారీగా హాజరవుతారని అంచనా వేస్తున్నారు.

కాగా ఈ మోడ ల్ హౌసింగ్ కాలనీ కేవలం ఇళ్ల స ముదాయం కాదని, ఇది వేల కుటుంబాల ఆత్మగౌరవానికి చిరు నా మాగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇది పేదరికం నుంచి ప్రగతివైపు వేసిన అడుగు. ఇది హుజుర్‌నగర్ భవిష్యత్తుకు కొత్త అధ్యాయంగా నిలుస్తుంద న్నారు. ఏది ఏమైనా మార్చి 14వ తేదీ హు జుర్‌నగర్ చరిత్రలో మరో స్వర్ణాక్షరాలరోజు కాబోతోందని అభివర్ణించారు.

# రంగంలోకి దిగిన ఏకసభ్య కమిషన్

**తిరుమల, మార్చి 4 (వార్తా వేదిక సూర్య)**

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యి కల్తీ వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ వ్యవహారంపై మరింత లోతైన విచారణ కోసం, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడటం కోసం విశ్రాంత ఐఏఎస్ అధికారి దినేష్ కుమార్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ ఇప్పుడు తన విచారణను వేగవంతం చేసింది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)కి సరఫరా అయిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందన్న నివేదిక బయటకు రావడంతో కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. ఈ అంశంపై ఇప్పటికే సిట్, సిబిఐ విచారణలు చేశాయి. వాటిని ఆధారంగా చేసుకుని గత ప్రభుత్వ హయాంలో నెయ్యి సేకరణ విధానాలు, టెండర్ల ప్రక్రియ, నాణ్యత పరీక్షల్లో జరిగిన లోపాలను వెలికితీయడానికి ప్రభుత్వం దినేష్ కుమార్ కమిషన్‌ను నియమించింది. దినేష్ కుమార్ కమిషన్ కేవలం కల్తీ జరిగిందా లేదా అని తేల్చడానికే పరిమితం కాకుండా, వ్యవస్థాగత మార్పులపై దృష్టి సారించ నుంది. తక్కువ ధరకే నెయ్యి సరఫరా చేసేందుకు కంపెనీలు ఎలా ముందు కు వచ్చాయి? నిబంధనల ఉల్లంఘన జరిగిందా? అన్నది పరిశీలిస్తుంది. టీటీడీ ల్యాబ్‌లలో పరీక్షలు ఎందుకు విఫలమయ్యాయి? సరఫరాదారులు పంపిన నమూనాలను నిశితంగా ఎందుకు పరిశీలించలేదు? లాంటి అనేక అంశాలను సమీక్షిస్తుంది. గత బోర్డు నిర్ణయాల్లో రాజకీయ ఒత్తిళ్లు ఏమైనా ఉన్నాయా అన్న కోణంతో పాటు భవిష్యత్తులో నెయ్యి సేకరణ ఎలా ఉ ండాలి? స్వచ్ఛమైన ఆవు నెయ్యిని సేకరించేందుకు అత్యుత్తమ మార్గాలేవి? అనే అంశాలపై నివేదిక ఇవ్వనుంది. కమిషన్ ఇప్పటికే తన కార్యకలాపాలను ప్రారంభించింది. తిరుమల చేరుకున్న దినేష్ కుమార్, నెయ్యి ట్యాంకర్ల రికార్డులు, మార్కెటింగ్ విభాగం ఫైళ్లను కమిషన్ క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. గత ఐదేళ్లలో నెయ్యి సరఫరా చేసిన కాంట్రాక్టర్ల వివరాలు, వారి అర్హతలు, అప్పట్లో టీటీడీ అధికారులు తీసుకున్న నిర్ణయాలపై ఆరా తీస్తున్నారు. ముఖ్యంగా, రివర్స్ టెండరింగ్ పేరుతో నాణ్యతను పక్కన పెట్టి ధరకే ప్రాధాన్యత ఇవ్వడం వల్లనే ఈ సమస్య తలెత్తిందా అన్నది కమిషన్ ప్రధానంగా విశ్లేషిస్తోంది.

ఈ కమిషన్ ఏర్పాటుపై ప్రతిపక్షాల నుండి కొన్ని విమర్శలు వ్యక్తమయ్యాయి. ఇప్పటికే సిట్ విచారణ జరుగుతుండగా, మళ్లీ ఐఏఎస్ కమిషన్ అవసరమా అన్నది వారి ప్రశ్న. అయితే, సిట్ అనేది క్రిమినల్ కోణంలో ఎవరు నేరం చేశారనేది విచారిస్తుంది, కానీ దినేష్ కుమార్ కమిషన్ పరిపాలనాపరమైన లోపాలను సరిదిద్దడానికి ఉద్దేశించినదని ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. దినేష్ కుమార్ కమిషన్ ఇచ్చే నివేదిక టీటీడీ చరిత్రలో అత్యంత కీలకం కానుంది. కేవలం నిందితులను శిక్షించడమే కాకుండా, రాబోయే రోజుల్లో తిరుమలకు నెయ్యి సరఫరా చేసే కంపెనీలకు కఠినమైన నిబంధనలు, అత్యాధునిక ల్యాబ్ పరీక్షలు, పారదర్శకమైన సేకరణ విధానాలను ఈ కమిషన్ సూచించనుంది. ఈ విచారణ ద్వారా వాస్తవాలు బయటకు వచ్చి, శ్రీవారి ప్రసాదానికి మళ్లీ పూర్వ వైభవం లభిస్తుందని భక్తులు ఆశిస్తున్నారు.

# తమిళనాడుపై రోజా ఫోకస్

**తిరుపతి, మార్చి 4 (వార్తా వేదిక సూర్య)**



ఏపీ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్‌గా గుర్తింపు పొందిన రోజా ఇప్పుడు తమిళం పై ఫోకస్ పెట్టినట్లు కనిపిస్తున్నారు. ముఖ్యంగా అక్కడి డీఎంకే అధినేత స్టాలిన్ పుట్టినరోజు వేడుకలకు హాజరై సందడి చేశారు రోజా. డీఎంకేకు మద్దతుగా తన గళం వినిపించారు. సమాజంలో మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్న స్టాలిన్ సర్కార్‌ను మరోసారి ఎన్నుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. స్టాలిన్ అందిస్తున్న సంక్షేమ పథకాలను రోజా ఆకాశానికెత్తారు. ముఖ్యంగా తమిళనాడులో మహిళల ఆర్థిక భద్రత కోసం ప్రతినెలా వారి ఖాతాల్లో నేరుగా వెయ్యి రూపాయలు జమ చేయడం వంటి పథకాలు మహిళా సాధికారతకు నిదర్శనమని ఆమె కొనియాడారు. ఇదే తరుణంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఏపీలో మహిళలకు నేరుగా నగదు అందిస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు గడుస్తున్నా, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పట్ల ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి ప్రతిపక్షాలకు భయం పట్టుకుందని రోజా వ్యాఖ్యానించారు. ఇటీవల మహిళల ఖాతాల్లో ఒకేసారి ఐదు వేల రూపాయలు జమ చేయడంతో విపక్ష నేతలకు ఏం చేయాలో పాలుపోవడం లేదని ఎద్దేవా చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని తాను పూర్తిస్థాయిలో సమర్థిస్తున్నానని, దీనివల్ల కూలి పనులకు వెళ్లే పేద మహిళలకు, విద్యార్థులకు ఎంతో ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇంతటి గొప్ప మనసున్న నాయకుడిని తమిళ ప్రజలు భారీ మెజారిటీతో మళ్లీ గెలిపించుకోవాలని, సంక్షేమ పథకాల ద్వారా పొందుతున్న లబ్ధికి ప్రతిఫలంగా స్టాలిన్‌కు ఓటు వేసి రుణం తీర్చుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఒకవైపు ఏపీ రాజకీయాల్లో చురుగ్గా ఉంటూనే, తమిళ గడ్డపై డీఎంకే తరపున రోజా గళం విప్పడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. యస్సార్ కాంగ్రెస్ పార్టీ తమిళనాడు ఎన్నికల్లో స్టాలిన్ పార్టీకి మద్దతుగా నిలవాలని చూస్తోంది. ఎందుకంటే తమిళనాడులో తెలుగు ప్రజలు అధికం. ఆపై రాయల సీమకు దగ్గరగా ఉంటుంది తమిళనాడు. ఈ క్రమంలో మరికొద్ది రోజుల్లో జరిగే ఎన్నికల్లో స్టాలిన్ పార్టీ గెలవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలంగా కోరుకుం టుంది. కరుణానిధి ఉండే సమయంలో చంద్రబాబుతో ఆయనకు మంచి సంబంధాలు ఉండేవి. స్టాలిన్ విషయానికి వస్తే చంద్రబాబుతో మంచి సంబంధాలే కానీ.. కేంద్రంలో బిజెపితో టిడిపి ఉండడంతో స్టాలిన్ స్నేహానికి అడ్డంకిగా మారింది. అదే సమయంలో జగన్మోహన్ రెడ్డితో మంచి సంబంధాలు కొనసాగిస్తూ వచ్చారు స్టాలిన్. ఈ నేపథ్యంలో తమిళనాడు ఎన్నికల్లో స్టాలిన్ పార్టీకి మద్దతుగా ప్రచారం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయించినట్లు సమాచారం. బలం పెంచుకోవాలనుకుంటున్న బిజెపి.. తమిళనాడులో బలం పెంచుకోవాలని చూస్తోంది భారతీయ జనతా పార్టీ. సార్వత్రిక ఎన్నికల్లో ఓటు షేర్ పెరిగింది ఆ పార్టీకి. సీట్ల పరంగా ఒక్కటి కూడా రాకపోయినా ఓట్ల పరంగా మాత్రం మెరుగుపడింది. అందుకే ఈసారి మిత్రులతో ముందుకు సాగాలని నిర్ణయించింది. ఎట్టి పరిస్థితుల్లో అధికార పార్టీకి ధీటుగా నిలబడాలని చూస్తోంది. ఏ అవకాశాన్ని జారవిడుచుకోవడం లేదు.. ఇటువంటి పరిస్థితుల్లో ఆచితూచి వ్యవహరిస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఏపీలో కూటమిపై విమర్శలు చేస్తుందే తప్ప.. కేంద్ర బిజెపిని పల్లెత్తు మాట అనడం లేదు. అయితే ఇప్పుడు తమిళనాడులో వైసిపి తీసు కున్న స్టాండ్‌తో బిజెపి ఎలాంటి చర్యలకు దిగుతుందో చూడాలి. అయితే ఇప్పటివర కు కేంద్ర బిజెపి విషయంలో వైసీపీ సానుకూల నిర్ణయాలు తీసుకుంటూ వస్తోంది. లోక్సభ స్పీకర్ ఎంపిక నుంచి పార్లమెంట్లో ప్రవేశపెట్టి పలు బిల్లుల వరకు మద్దతు తెలిపింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అటువంటిది తమిళనాడులో డీఎంకే కూటమికి మద్దతు అంటే సాహసంతో కూడుకున్న పని. అయితే అది రోజా స్వయంగా తీసుకున్న నిర్ణయమా? పార్టీ తీసుకున్న నిర్ణయమా? అన్నది తెలియాల్సి ఉంది. ఒకవేళ రోజా సొంతంగా నిర్ణయం తీసుకుంటే మాత్రం వైసీపీని ఇరకాటంలో పెట్టినట్టే..

# ఉగాదికి ఏం జరగుతుంది...

**విజయవాడ, మార్చి 4 (వార్తా వేదిక సూర్య)**

ఏపీలో కూటమి ప్రభుత్వం కొత్త నిర్ణయాలు దిశగా అడుగులు వేస్తోంది. అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్న తరుణంలో సమూల మార్పులు తీసుకురావాలని భావిస్తోంది. ముఖ్యంగా పాలనలో విప్లవాత్మక మార్పులు ప్రారంభించాలని చూస్తోంది. అందులో భాగంగా ఒక కొత్త మంత్రిత్వ శాఖను తెరపైకి తెస్తోంది. సైన్స్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ అనే కొత్త శాఖ రానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ శాఖ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దగ్గరే ఉంది. అయితే దీని పేరిట ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి ఒక మంత్రికి బాధ్యతలు కట్టబెట్టె అవకాశం ఉంది. అయితే ఈ ఒక్క శాఖ కోసం మంత్రివర్గ విస్తరణ చేపడతారా? లేకుంటే భారీ ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తారా? అన్నది తెలియాల్సి ఉంది. రేపు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భేటీ ఉంది. ఈ సమావేశంలో మంత్రివర్గ విస్తరణకు సంబంధించి కీలక నిర్ణయం దిశగా అడుగులు వేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి ఉగాది నాటికి మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న ప్రచారం నడుస్తోంది. ప్రస్తుతం ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. మార్చి 7 వరకు కొనసాగనున్నాయి. తరువాత మంత్రివర్గ విస్తరణ పై ఒక క్లారిటీ రానుంది. కానీ అసెంబ్లీ లాబీల తో పాటు ఎమ్మెల్యేలు ఒకచోటకు చేరే క్రమంలో దీనిపైనే చర్చ నడుస్తోంది. ప్రముఖంగా ఓ ఐదుగురు పేర్లు వినిపిస్తున్నాయి. అయితే సమూల ప్రక్షాళన ఉంటుందన్న ప్రచారం మాత్రం నడుస్తోంది. టిడిపి నుంచి చాలామంది మంత్రులను తొలగించి కొత్త వారికి అవకాశం ఇస్తారని తెలుస్తోంది. అయితే ఇప్పటికే మెగా బ్రదర్ నాగబాబు కు మంత్రి పదవి ఖాయమని ఏనాడో తేలిపోయింది. అయితే కొత్తగా ఏర్పాటు చేసే సైన్స్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ శాఖను ఆయనకు అప్పగించే అవకాశం ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమావేశం రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. హోలీ రోజున ఈ ఇద్దరు లంచ్ మీటింగ్ ఏర్పాటు చేసుకోవడానికి గల కారణాలపై అనేక రకాలుగా చర్చ జరుగుతుంది. కేవలం నామినేటెడ్ పోస్టులు, పాలనాపరమైన విషయాలపై చర్చించడానికి ఈ భేటీ జరిగిందని ఎవరూ అనుకోవడం లేదు. బలమైన కారణం ఉంటుందనే భావిస్తున్నారు. తిరుమల లడ్డూ వ్యవహారం ప్రధానంగా కూటమి ప్రభుత్వానికి ఇబ్బందిగా మారిందని సొంత పార్టీ నేతలే అభిప్రాయపడుతున్నారు. అనవసరంగా లడ్డూను పొడిగించి దానిని తెగే వరకూ టీడీపీ నాయకత్వమే లాగుతున్నారని సొంత పార్టీ నేతల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు తాజాగా తిరుమలకు సంబంధించిన అనేక విషయాలు సోషల్ మీడియాలో నెట్టింట్ కనిపించడం, దానిపై ఎవరూ ఎటువంటి ప్రకటన చేయకపోవడంతో అది కూడా తమ ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుందని భావిస్తున్నారు. అందుకోసమే ప్రధానంగా ఈ సమావేశం జరుగుతుందని తెలిసింది. ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తారని, ప్రజల్లోకి మాత్రం కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతుందన్న అభిప్రాయం కూడా నేతల్లో కలుగుతుంది. అనవసరంగా రాద్ధాంతం చేయకుండా దీనికి ఫుల్ స్టాప్ ఎలా పెట్టాలి? ఎండ్ కు ఎలా తీసుకెళ్లాలన్న దానిపైనే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల మధ్య చర్చ జరిగే అవకాశముందని పార్టీ నేతలు చెబుతున్నారు. కూటమిలోని టీడీపీ, జనసేన ప్రజాప్రతినిధులు చాలా జాగ్రత్తగా ఉండాలని, ప్రధానంగా వివాహేతర సంబంధాల విషయాలు కూటమి ప్రభుత్వాన్ని ఇబ్బందికరంగా మారాయి. ఇటీవల రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ను లక్ష్యంగా చేసుకోవడంతో పాటు తాజాగా మరొక దేవస్థానం కమిటీ ఛైర్మన్ పై కూడా ఆరోపణలు చేయడం పార్టీ ప్రతిష్ట మంటగలుస్తుందని, ఇటువంటి విషయాలు ప్రజల్లోకి వేగంగా, తొందరగా చొచ్చుకు వెళతాయని అందుకే దీనిపై ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై పవన్, చంద్రబాబు నాయుడులు చర్చించినట్లు సమాచారం. అయితే యాక్షన్ తీసుకుంటే ఎలా ఉ ంటుంది? తీసుకోకుండా దీనిపై ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై కూడా చర్చ నడిచినట్లు విశ్వసనీయ సమాచారం. కూటమిలో బీజేపీ నేతల జోలికి వెళ్లే ధైర్యం లేక, జనసేన, టీడీపీ నేతలనే వైసీపీ లక్ష్యంగా చేసుకుందన్న అభిప్రాయం కూడా ఈ భేటీలో వ్యక్తమయినట్లు తెలిసింది.

# హైదరాబాద్‌కు గంటన్నర లోపే...

**విజయవాడ, మార్చి 4 (వార్తా వేదిక సూర్య)**



తెలంగాణ రాష్ట్రంలోని ఫ్యూచర్ సిటీ నుంచి ఏపీ రాజధాని అమరావతి మధ్య ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు సమాంతరంగా అత్యాధునిక సెమీ బుల్లెట్ ట్రైన్ రానుంది. ఇది అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుంచి అమరావతికి గంటన్నరలో దూసుకెళ్లొచ్చు. హైదరాబాద్ నుంచి చెన్నైకు కేవలం 3 నుంచి 3.30 గంటల్లోనే చేరుకోవచ్చు. మార్గంలో సెమీ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పనులు ప్రారంభానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. హైస్పీడ్ కారిడార్ అలైన్‌మెంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన సూచనలతో ప్రాజెక్టు స్వరూపమే పూర్తిగా మారిపోయింది. గతంలో పేర్కొన్న రూట్‌కు బదులు ప్రస్తుతం నిర్మించే గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే పక్కనుంచే రైల్వేలైన్ వేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ప్రభుత్వం ప్రతిపాదనకు రైల్వేశాఖ పచ్చజెండా ఊపింది. దీంతో హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా చెన్నైకు వెళ్లే హైస్పీడ్ రైలుకు మిర్యాలగూడ మీదుగా సాగే కొత్త మార్గంలో ప్రాథమిక సర్వే పూర్తిచేసి, అలైన్‌మెంట్ డ్రాఫ్ట్‌ను రైల్వే బోర్డు సిద్ధం చేసింది. హైదరాబాద్ టూ చెన్నై హైస్పీడ్ రైల్వే ప్రాజెక్టు పూర్తయితే.. ఏపీ, తెలంగాణ రాజధానుల మధ్య దూరం సగానికిసగం తగ్గుతుంది. ప్రస్తుతం రైలులో హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లాలంటే ఐదు గంటల సమయం పడుతుంది. అదే సెమీ బుల్లెట్ ట్రైన్ అందుబాటులోకి వస్తే గంటన్నర సమయంలోనే హైదరాబాద్ నుంచి ఏపీ రాజధానికి చేరుకోవచ్చు. ఇదిలాఉంటే.. ఒకే కారిడార్‌లో రోడ్డు, రైలు మార్గాలు ఉండటం వల్ల లాజిస్టిక్స్ ఖర్చు భారీగా తగ్గుతుంది. సెమీ బుల్లెట్ ట్రైన్ గంటకు 250 కిలోమీటర్ల పైచిలుకు వేగంతో దూసుకుపోయేలా టెక్నాలజీని వినియోగిస్తారు. దీంతో ఈ కారిడార్‌ను నేరుగా చెన్నై వరకు పొడిగించడం ద్వారా హైదరాబాద్ టూ చెన్నైకు మూడు నుంచి మూడున్నర గంటల్లోనే చేరుకోవచ్చు. ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని రాబోయే ఐదేళ్లలోపు పూర్తి చేయాలని పక్కా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. డీపీఆర్ పూర్తయిన వెంటనే ఏఏ గ్రామాల మీదుగా అలైన్‌మెంట్ వెళ్తుందనే కచ్చితమైన వివరాలతో త్వరలో నోటిఫికేషన్లు వెలవడే అవకాశం ఉంది.

# అప్పలరాజుకు దూరమౌతున్న కేడర్

**శ్రీకాకుళం, మార్చి 4 (వార్తా వేదిక సూర్య)**

మాజీమంత్రి సీదిరి అప్పలరాజుకు.. ఏపీ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ అని పేరు. 2019లో పలాస నుంచి మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచినా.. జగన్ కేబినెట్‌లో కీలక శాఖ దక్కించుకున్నారు. అప్పట్లో మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణలోనూ పదవి నిలబెట్టుకున్నారు. జగన్‌కి నమ్మినబంటులా ఉంటూ వస్తున్న ఆయన.. అధినేతపై ఎవరు విమర్శలు చేసినా.. వెంటనే కౌంటర్ ఎటాక్ చేస్తుంటారు. అలాంటి నాయకుడిపై ఇప్పుడు సొంత పార్టీలోనే ఇబ్బందులు ఎదురవతున్నాయా అనే ప్రచారం జరుగుతోంది. పార్టీలో లుకలుకలతో ఆయన సర్దుబాటు కావడం లేదట. అసమ్మతి నేతలు ఆయనకు మరింత తలపోటుగా మారారనే గుసగుసలు వినిపిస్తున్నాయ్. తన గెలుపులో కీలకంగా వ్యవహరించిన నేతలను.. సీదిరి పక్కన పెట్టారనే చర్చ ఎప్పటి నుంచో వినిపిస్తోంది. ఓ కోటరీని నమ్ముకొని.. దాని మధ్యలోనే ఉండిపోయారనే విమర్శలు వినిపిస్తున్నాయ్. దువ్వాడ శ్రీకాంత్‌తో పాటు.. దువ్వాడ హేంబాబు చౌదరి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ కోత పూర్ణచంద్రరావు లాంటి సీనియర్ నేతలు.. వైసీపీని విడిచి వెళ్లిపోయింది కూడా సీదిరి తీరు నచ్చకే అనే చర్చ కూడా జరుగుతోంది. ఐతే ఈ ప్రభావం గత ఎన్నికల్లోనూ కనిపించింది. గత ఎన్నికల్లో గౌతు శిరీష చేతుల్లో భారీ పరాభవాన్ని మూటగట్టుకున్నారు సీదిరి. ఐతే ఓటమి తర్వాత కూడా ఆయనలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని.. పలాస నేతల్లో చర్చ జరుగుతోంది. రాష్ట్ర రాజకీయాలపై ఎప్పటికప్పుడు స్పందించే సీదిరి.. నియోజకవర్గంలో మాత్రం పార్టీని పట్టించుకోవడం లేదని.. తన చుట్టూ ఉన్న వారితోనే పార్టీని నడపాలని చూస్తున్నారని ఫ్యాన్ పార్టీ నేతల్లో ఆగ్రహం కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో వైసీపీలో కీలకంగా ఉన్న ప్రస్తుత మున్సిపల్ ఛైర్మన్ బల్లగిరిబాబు, మరో సీనియర్ నేత దువ్వాడ శ్రీధర్ కూడా తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. ఇలా సీదిరి తీరు నచ్చక.. నేతలంతా ఒక్కొక్కరిగా దూరం అవుతున్నారనే గుసగుసలు పలాసలో జోరుగా వినిపిస్తున్నాయ్. పార్టీ కోసం కష్టపడే వారిని.. సీదిరి అప్పలరాజు కనీసం పట్టించుకోవడం లేదంటూ.. వైసీపీ కార్యకర్తలు బహిరంగంగానే విమర్శలు గుప్పించే పరిస్థితులు కనిపిస్తున్నాయనే టాక్ నడుస్తోంది. వైసీపీలో కీలక నేతగా ఉన్న దువ్వాడ శ్రీధర్.. సీదిరికి వ్యతిరేకంగా ఓ గ్రూప్ క్రియేట్ చేస్తున్నారు. పలాస ఉద్యమాన్ని ఎత్తుకున్నారు. పలాసను జిల్లా చేయాలంటూ జేఏసీ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇవన్నీ.. మాజీమంత్రి సీదిరి అప్పలరాజుకు తలపోటుగా మారాయనే చర్చ జరుగుతోంది. అటు పార్టీ అసలే కష్ట కాలంలో ఉంది. ఇలాంటి సమయంలో నేతలంతా ఒక్కొక్కరుగా దూరం అవుతుండడంతో.. కేడర్ కూడా డీలా పడిపోతోందట. సీదిరి దూకుడు రాజకీయాలతో.. అసలుకే మోసం వస్తుందని.. కార్యకర్తలు వాళ్లలో వాళ్లు చర్చించుకున్నారని తెలుస్తోంది. పార్టీలో గ్రూప్‌ల గోల ఎక్కువ అయితే.. ఎన్నికల నాటికి మరింత ఇబ్బంది అవుతుందని.. అందరిని కలుపుకొని వెళ్లినప్పుడే రాజకీయంగా గౌతు కుటుంబాన్ని ఢీకొట్టే అవకాశం ఉంటుందని.. ఫ్యాన్ పార్టీలో మరికొందరు నేతలు సూచిస్తున్నారు.

# ఎమ్మెల్యే వర్సెస్ ఎంపీ

**విజయవాడ, మార్చి 4 (వార్తా వేదిక సూర్య)**

తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని చిన్నిల మధ్య మరోసారి రగడ మొదలయింది. దేవుడి ముందే చిల్లర తగవు పడటం మరింతగా ఇద్దరూ రాజకీయంగా దూరమయినట్లేనని చెబుతున్నారు. స్వామి వారికి సమర్పించే పట్టువస్త్రాలను అవమానించే విధంగా ప్రవర్తించారని ఇరు వర్గాలు ఆరోపించుకుంటున్నాయి. తిరువూరులో ఎమ్మెల్యే కొలికపూడి.. ఎంపీ కేశినేని చిన్ని మధ్య వివాదం రేగింది. గంపలగూడెంలోని నెమలి వేణుగోపాలస్వామి కళ్యాణం సందర్భంగా పట్టువస్త్రాలు ఎవరు సమర్పించాలనే విషయంలో వివాదం తలెత్తింది. ఇరువర్గాల మధ్య మాటల యుద్ధం.. తోపులాటజరగడంతో పోలీసులు సర్ది చెప్పి పంపాల్సి వచ్చింది. ఎంపీ కేశినేని చిన్ని పట్టువస్త్రాలు సమర్పించడానికి ప్రయత్నించగా అతని తలపై ఉన్న వస్త్రాలను కొలికపూడి శ్రీనివాసరావు లాక్కున్నారు. ఇద్దరి వ్యవహారంపై అర్చకులు సహా భక్తుల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇరువురు నేతలు గౌరవమైన పదవులలో ఉండి ఆలయంలో ఇవేం చిల్లర వేషాలు అంటూ భక్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్వామి వారికి ఎవరో ఒకరు పట్టు వస్త్రాలు సమర్పించాలి కానీ, అక్కడ కూడా ఆధిపత్యం, రాజకీయాలు చేస్తే ఎలా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి చిల్లర తగాదాలతో ఇద్దరూ ప్రజల్లో పలుచన అవుతున్నారన్న భావన వ్యక్తమవుతుంది. ఇరువురు ఒకేసారి ఆలయంలోకి రావడంతో ఈ పరిస్థితి తలెత్తింది. రెండు వర్గాలకు చెందిన నేతలు తోపులాటలు ఆలయంలో చోటు చేసుకోవడం దురదృష్టకరమని అంటున్నారు. రాజకీయ నాయకులటీడీపీ అధిష్టానానికి తలనొప్పిగా ఇద్దరి వ్యవహారం మారింది. గతంలో అనేక సార్లు వీరిద్దరి మధ్య వివాదానికి చెక్ పెట్టాలని ప్రయత్నం చేసినా ఫలితం కనిపించడం లేదు. చంద్రబాబు హెచ్చరించినా ఫలితం లేదు. చంద్రబాబు మాత్రం సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని చెబుతున్నారు. పార్టీ క్రమశిక్షణ కమిటీ కూడా వీరిద్దరి విషయంలో ఏమీ చేయలేక పోతుందని సొంత పార్టీ నుంచి కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇటీవల ఇరువురు నేతలు సోషల్ మీడియా వేదికగా రచ్చ చేసుకోవడంతో పార్టీ పరువు బజారున పడింది. ఇప్పుడు ఏకంగా ఆలయంలోనే ఘర్షణకు దిగడంతో ఇక తిరువూరు యుద్ధంలో ఏదో నిర్ణయం తీసుకోకపోతే పార్టీ వచ్చే ఎన్నికల్లో గెలిచే అవకాశాలు లేనట్లే కనిపిస్తున్నాయి.

# ఫ్యామిలీ మ్యాన్ నుంచి పొలిటిషియన్...

**చెన్నై, మార్చి 4 (వార్తా వేదిక సూర్య)**

తమిళ స్టార్ హీరో, 'తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత దళపతి విజయ్ ప్రస్తుతం తన జీవితంలో అత్యంత క్లిష్టమైన దశను ఎదుర్కొంటున్నారు. ఒకవైపు రాజకీయాల్లోకి అడుగుపెట్టి 2026 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా దూసుకుపోతుంటే, మరోవైపు 26 ఏళ్ల వైవాహిక బంధం ముగింపు దశకు చేరుకోవడం ఆయన వ్యక్తిగత, రాజకీయ ప్రతిష్టపై తీవ్ర చర్చకు దారితీసింది. ఫిబ్రవరి 27న విజయ్ భార్య సంగీత స్వర్ణలింగం చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టులో విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేయడం కోలీవుడ్‌లో సంచలనం సృష్టించింది. 1999లో ప్రేమ వివాహం చేసుకున్న ఈ జంటకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే సంగీత తన పిటిషన్‌లో చేసిన ఆరోపణలు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి. విజయ్ ఒక ప్రముఖ నటితో (త్రిష అని పుకార్లు వినిపిస్తున్నప్పటికీ పిటిషన్‌లో పేరు స్పష్టంగా లేదు) 2021 నుండి సంబంధం కలిగి ఉన్నారని సంగీత ఆరోపించారు. విజయ్ తనను సామాజికంగా, వృత్తిపరంగా దూరం పెట్టారని, ఆమె స్వేచ్ఛపై ఆర్థిక ఆంక్షలు విధించారని ఆమె ఆరోపించారు. సదరు నటి విజయ్‌తో దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నా ఆయన ఖండించలేదని, ఇది తనను, పిల్లలను తీవ్ర అవమానానికి గురిచేసిందని ఆమె పేర్కొన్నారు. విజయ్ తన పార్టీ టీవీకేను స్థాపించి, సినిమాలకు స్వస్తి పలికి పూర్తిస్థాయి రాజకీయ నేతగా అవతరించాలని నిర్ణయించుకున్నారు. సరిగ్గా 2026 అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో ఈ విడాకుల వ్యవహారం బయటకు రావడం ఆయనకు రాజకీయంగా పెద్ద దెబ్బ. విజయ్ ఇప్పటివరకు ఒక 'ఫ్యామిలీ మ్యాన్'గా, బాధ్యతాయుతమైన వ్యక్తిగా తన ఇమేజ్‌ను కాపాడుకుంటూ వచ్చారు. విడాకుల పిటిషన్‌లో నైతికతకు సంబంధించిన ఆరోపణలు రావడంతో ప్రత్యర్థి పార్టీలకు ఇది ఒక ఆయుధంగా మారే అవకాశం ఉంది. రాజకీయాల్లో మహిళా ఓటర్ల మద్దతు చాలా ముఖ్యం. భార్యను నిర్లక్ష్యం చేశారనే ఆరోపణలు మహిళా ఓటర్లలో ఆయనపై ప్రతికూల అభిప్రాయాన్ని కలిగించవచ్చు. రాజకీయాలతో పాటు సినిమా పరంగా కూడా విజయ్ ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. ఆయన చివరి చిత్రంగా భావిస్తున్న 'జన నాయకన్' సెన్సార్ పరంగా ఆటంకాలను ఎదుర్కొంటోంది. రాజకీయ సందేశాలు ఉండటంతో సెన్సార్ బోర్డు అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. పొంగల్ కు విడుదల కావాల్సిన ఈ సినిమా ఇప్పటివరకూ రిలీజ్ కాలేదు. అటు వ్యక్తిగత జీవితం, ఇటు కెరీర్ రెండూ డైలమాలో పడ్డాయి. తమిళనాడు రాజకీయాల్లో వ్యక్తిగత జీవితంపై విమర్శలు రావడం కొత్తేమీ కాదు. గతంలో ఎంజీఆర్, జయలలిత, కరుణానిధి వంటి నేతలు కూడా ఇలాంటి వ్యక్తిగత విమర్శలను ఎదుర్కొన్నారు. అయితే విజయ్ ఇప్పుడు ఏ పరిస్థితుల్లో ఉన్నారనేది ముఖ్యం. విజయ్ అభిమానులు, యువత దీన్ని ఆయన వ్యక్తిగత విషయంగా చూస్తున్నారు. రాజకీయాల్లో ఆయన సిద్ధాంతాలకు, ఈ వివాదానికి సంబంధం లేదని వారు వాదిస్తున్నారు. ఈ వివాదంపై విజయ్ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. ఏప్రిల్ 20న కోర్టు విచారణకు హాజరుకావాల్సి ఉంది. ఈలోగా ఆయన ఈ సమస్యను ఎలా పరిష్కరించుకుంటారు లేదా ప్రజలకు ఎలా సంజాయిషీ ఇస్తారనే దానిపైనే ఆయన రాజకీయ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. విజయ్ తన జీవితంలో అత్యంత కఠినమైన 'అగ్నిపరీక్ష'ను ఎదుర్కొంటున్నారు. ఒకవైపు దశాబ్దాల వైవాహిక జీవితం విచ్ఛిన్నం కావడం, మరోవైపు రాజకీయాల్లో స్థిరపడాలనే లక్ష్యం.. ఈ రెండింటి మధ్య ఆయన ప్రయాణం ఆసక్తికరంగా మారింది. ఈ సంక్షోభం నుండి ఆయన ఎలా గట్టెక్కుతారో కాలమే నిర్ణయించాలి. రాజకీయాల్లో నెగ్గాలంటే కేవలం సినిమా పాపులారిటీ సరిపోదని, వ్యక్తిగత ప్రవర్తన కూడా క్లీన్‌గా ఉండాలని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
గురువారం, మార్చి 5, 2026

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**బోయినిపల్లి ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం, తహసిల్, కార్యాలయం ఆకస్మిక తనిఖీలు**





**రాజన్న సిరిసిల్ల, మార్చి 4 (వార్తా వేదిక సూర్య)**
వైద్యులు, సిబ్బంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. బోయిని పల్లి ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ల్యాబ్, ఇన్ పేషెంట్ వార్డ్, వ్యాక్సిన్లు, ఓపీ రిజిస్టర్ పరిశీలించి.. సూచనలు చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు.రోజు ఎంత మంది పేషెంట్లు వస్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు. గర్భిణుల రిజిస్ట్రేషన్, టీకాలు, మందుల పంపిణీపై ఆరాతీశారు. పలువురు పేషెంట్లతో మాట్లాడి .. వారి ఆనారోగ్య సమస్యను తెలుసుకున్నారు. పీ హెచ్ సీ పరిధిలో కొత్తగా, ఇప్పటికే మొదలు పెట్టిన హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణాల పురోగతిపై వైద్యాధికారిని ఆరా తీశారు. వాటి పై అధికారులతో మాట్లాడి పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది నిత్యం సమయానుసారంగా అందుబాటులో ఉండాలని సూచించారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయాలని పేర్కొన్నారు.

**తహసీల్ కార్యాలయంలో పరిశీలన**

మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అధికారులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, భూ భారతి రిజిస్ట్రేషన్ గది, కార్యాలయంలో పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.కార్యాలయానికి వచ్చే వారికి సేవలు అందించాలని సూచించారు. స్లాట్ బుక్ చేసుకున్న వారికి అందుబాటులో ఉండాలని ఎప్పటికప్పుడు రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని స్పష్టం చేసారు. ఇక్కడ తహసీల్దార్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## శాసనమండలిలో క్రిస్టియన్ అంశంపై దుమారం

**క్షమాపణ చెప్పిన అచ్చెన్న - అసలేం జరిగిందంటే?**

**విజయవాడ, మార్చి 4 (వార్తా వేదిక సూర్య)**
ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడకంపై జరిగిన చర్చ తీవ్ర ఉత్కంఠకు, అనూహ్య పరిణామాలకు దారితీసింది. శాసన మండలిలో కల్తీ నెయ్యి అంశంపై చర్చ జరుగుతున్న సమయంలో మంత్రి అచ్చెన్నాయుడు వైసీపీ సభ్యుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పవిత్రమైన శ్రీవారి లడ్డూ ప్రసాదం విషయంలో జరుగుతున్న చర్చను వైసీపీ సభ్యులు అడ్డుకోవడంపై ఆయన ఆవేదన చెందారు. తాను ఇక్కడ మంత్రిగా కంటే, ఒక సామాన్య వేంకటేశ్వర స్వామి భక్తునిగా మాట్లాడుతున్నానని, కోట్ల మంది భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న ఈ అంశాన్ని రాజకీయం చేయడం తగదని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఇతర మతాలను గౌరవించాలని హితవు పలికారు. నేను హిందువును, జగన్ మోహన్ రెడ్డి , చైర్మన్ మోషేన్ రాజు క్రిస్టియన్లు.. ఎవరి మతం వారి ఇష్టం, ఎవరైనా ఏ మతాన్నైనా అనుసరించవచ్చు అని వ్యాఖ్యానించారు. అయితే, ఈ వ్యాఖ్యలు సభలో ఒక్కసారిగా కలకలం రేపాయి. తనను క్రిస్టియన్‌గా అభివర్ణించడంపై మండలి చైర్మన్ మోషేన్ రాజు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మంత్రి వ్యాఖ్యలకు స్పందించిన చైర్మన్ మోషేన్ రాజు తాను క్రిస్టియన్‌ను కాదని, హిందువునని సభలో స్పష్టమైన ప్రకటన చేశారు. తన పేరులో మోషేన్ ఉన్నంత మాత్రాన మతం మార్చుకున్నట్టు కాదని ఆయన వివరించారు. చైర్మన్ నుంచి వచ్చిన ఈ స్పష్టీకరణతో మంత్రి అచ్చెన్నాయుడు వెంటనే స్పందించి, తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. తెలియక చేసిన పొరపాటుగా భావించాలని కోరారు. మంత్రి తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నప్పటికీ, వైసీపీ సభ్యులు సభలో గందర గోళం సృష్టించడం ఆపలేదు. అచ్చెన్నాయుడు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ తరుణంలో చైర్మన్ మోషేన్ రాజు వైసీపీ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి వివరణతో తాను సంతృప్తి చెందానని, వ్యక్తిగతంగా తనకే లేని అభ్యంతరం మీకు ఎందుకని ఆయన వైసీపీ సభ్యులనే ప్రశ్నించారు. అయినా వైసీపీ సభ్యులు ఆందోళనలు కొనసాగించారు. లడ్డూ కల్తీపై జరగాల్సిన చర్చ కాస్తా మతపరమైన అంశాల చుట్టూ తిరగడం సభలో చర్చనీయాంశమైంది. అచ్చెన్నాయుడు తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవడం, చైర్మన్ స్వయంగా జోక్యం చేసుకుని సభ్యులను వారించడంతో గొడవ సద్దుమణిగింది.

## సీబీఎస్సీ బోర్డు పరీక్షలు మళ్లీ వాయిదా

**న్యూఢిల్లీ, మార్చి 4 (వార్తా వేదిక సూర్య)**
ఇరాన్ లక్ష్యంగా.. అమెరికా, ఇజ్రాయెల్ దాడుల ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో సీబీఎస్సీ బోర్డు పరీక్షలు మళ్లీ వాయిదా పడ్డాయి. సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణం తర్వాత ఇరాన్ దళాల ప్రతీకార దాడులకు దారితీసింది. ఈ అస్థిర పరిస్థితుల కారణంగా విద్యార్థుల భద్రత గురించి తీవ్రమైన ఆందోళనల రేకెత్తించింది. దీంతో మార్చి 5, 6 తేదీల్లో జరగాల్సిన సీబీఎస్సీ 10, 12 తరగతుల బోర్డు పరీక్షలను వాయిదా వేసింది. మధ్యప్రాచ్యంలోని కొన్ని ప్రాంతాలలో ప్రస్తుత పరిస్థితిని సమీక్షించిన తర్వాత పరీక్షలకు సంబంధించిన అప్ డేట్స్ జారీ చేస్తామని బోర్డు తన అధికారిక ప్రకటనలో వివరించింది. విద్యార్థులు, పరీక్షా సిబ్బంది సంక్షేమమే ముఖ్యమని, ప్రభావిత దేశాల్లోని విద్యార్థులందరికీ కొత్త పరీక్షల షెడ్యూల్‌ను త్వరలోనే ప్రకటిస్తామనిసీబీఎస్సీ తెలిపింది. కాగా మార్చి 3న జారీ చేసిన సర్క్యులర్-2 ప్రకారం బహ్రెయిన్, ఇరాన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (ఖాజు) దేశాలలోని పరిస్థితుల దృష్ట్యా విద్యార్థుల పరీక్షలు వాయిదా వేసింది. వాయిదా పడిన పరీక్షల కొత్త తేదీలను తరువాత ప్రకటిస్తారు. మార్చి 7 నుంచి జరగాల్సిన పరీక్షల వివరాలను మార్చి 5, 2026 (గురువారం) వెల్లడిస్తామని బోర్డు తెలిపింది. బాధిత దేశాల్లోని విద్యార్థులందరూ సీబీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లోని ప్రకటనలను మాత్రమే అనుసరించాలని పరీక్షల కంట్రోలర్ డాక్టర్ సంయమ్ భరద్వాజ్ సూచించారు. ఈ ప్రాంతాల్లో కమ్యూనికేషన్ ఉండేలా చూసేందుకు ఈ సర్క్యులర్‌ను ఆయా దేశాల్లోని భారత రాయబారులు, దుబాయ్‌లోని భారత కాన్సుల్ జనరల్‌కు జారీ చేశారు. కాగా సీబీఎస్సీమార్చి 2న జరగాల్సిన 10, 12 తరగతుల బోర్డు పరీక్షలను వాయిదా వేసిన సంగతి తెలిసిందే. కొత్త తేదీలను తరువాత ప్రకటిస్తామని పేర్కొంది. మార్చి 3న పరిస్థితిని మరోసారి సమీక్షించి మార్చి 5 నుంచి జరగాల్సిన పరీక్షలను బోర్డు వాయిదా వేసింది.గత శనివారం మధ్యాహ్నం అమెరికా, ఇజ్రాయెల్.. టెహ్రాన్‌లోని పలు ప్రాంతాలు లక్ష్యంగా క్షిపణులు (వన్-వే అటాక్) డ్రోన్‌లతో దాడి చేశాయి. ఇందులో సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ కాంపౌండ్ కూడా ఉంది. ఈ దాడి జరిగిన కొన్ని గంటల తర్వాత ఖమేనీ మరణించినట్లు ఇరాన్ ధృవీకరించింది. ఇరాన్ కూడా ఇదే విధంగా ప్రతీకారం తీర్చుకుంటామని స్పందించింది. ఇందులో భాగంగా సౌదీ అరేబియాలోని చమురు శుద్ధి కర్మాగారం, దుబాయ్‌లోని బూర్జ్ ఖలీఫా లగ్జరీ హోటల్‌పై దాడి చేసింది. మరోవైపు ఈ యుద్ధం ప్రపంచ ఇంధన సరఫరాకు విపత్కర పరిణామాలను కలిగించనుంది.

## మండలి ఛైర్మన్ పై అవిశ్వాసం...

**విజయవాడ, మార్చి 4 (వార్తా వేదిక సూర్య)**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు శాసన మండలి వేదికగా ఒక ఆసక్తికరమైన పోరు మొదలైంది. నిన్న మొన్నటి వరకు ఒకే పార్టీలో ఉండి, ఇప్పుడు బయటకు వచ్చిన ఎమ్మెల్సీలు నేరుగా మండలి ఛైర్మన్‌పైనే యుద్ధం ప్రకటించే దిశగా అడుగులు వేస్తున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన ఐదుగురు ఎమ్మెల్సీలు ఇప్పుడు మండలి ఛైర్మన్ మోషేనురాజుపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు సిద్ధమవుతుండటం రాష్ట్ర రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. తమ రాజీనామాలను ఆమోదించకుండా కాలయాపన చేస్తున్నారనే ఆగ్రహంతో ఉన్న ఈ సభ్యులు, ఛైర్మన్ తీరును నిరసిస్తూ ఈ నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. వైసీపీ నుంచి ఎమ్మెల్సీలుగా ఎన్నికైన ఐదుగురు సభ్యులు పోతుల సునీత, కర్రి పద్మశ్రీ, బల్లి కల్యాణ్ చక్రవర్తి, మర్రి రాజశేఖర్, జయమంగళ వెంకటరమణ తమ పదవులకు ఇప్పటికే రాజీనామా చేశారు. అయితే ఈ రాజీనామాలు సమర్పించి చాలా కాలం అవుతున్నా, మండలి ఛైర్మన్ వాటిని ఇంకా ఆమోదించలేదు. ఛైర్మన్ అనుసరిస్తున్న ఈ వైఖరిపై సదరు ఎమ్మెల్సీలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. రాజీనామాలు ఆమోదించకుండా కావాలనే పెండింగ్ పెండింగ్‌లో పెట్టారనేది వారి ప్రధాన ఆరోపణ. అందుకే ఆయనపై అవిశ్వాసం పెట్టి, తమ నిరసనను గట్టిగా తెలియజేయాలని వారు భావిస్తున్నారు. కేవలం ఐదుగురు సభ్యులు మాత్రమే కాకుండా, మొత్తం ఎనిమిది మంది ఎమ్మెల్సీలు ఛైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు మొగ్గు చూపుతున్నట్టు సమాచారం. మండలిలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు అవసరమైన సరిపడా సంఖ్యాబలం తమకు ఉందని ఈ సభ్యులు బలంగా నమ్ముతున్నారు. అందుకే ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా ఈ దిశగా ముందుడుగు వేస్తున్నారు. ఏపీ రాజకీయాల్లో గతంలో ఎప్పుడూ లేని వింగా మండలి ఛైర్మన్‌పై అవిశ్వాసం వచ్చే పరిస్థితి ఏర్పడటం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. మరోవైపు ఐదుగురు ఎమ్మెల్సీలు పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారని వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే మండలి ఛైర్మన్‌కు ఫిర్యాదు చేసింది. పార్టీ ఆదేశాలను దిక్కరించినందున వారిపై అనర్హ వేటు వేయాలని వైసీపీ కోరుతోంది. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఛైర్మన్ మోషేన్ రాజు ఇప్పటికే విచారణ ప్రారంభించారు. నాలుగు రోజుల క్రితం ఆయన ఎమ్మెల్సీలు బల్లి కల్యాణ్ చక్రవర్తి, మర్రి రాజశేఖర్‌లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వారు ఎందుకు రాజీనామా చేశారు. వారిపై ఎవరైనా ఒత్తిడి చేశారా అనే విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఛైర్మన్ జరిపిన విచారణలో బల్లి కల్యాణ్ చక్రవర్తి, మర్రి రాజశేఖర్ తమ వాదనను బలంగా వినిపించారు. తాము ఎవరి ఒత్తిడినో లేదా వేరే ప్రలోభాలు లొంగి రాజీనామా చేయలేదని, తమకు నచ్చిన విధంగా స్వతహాగానే పదవుల నుంచి తప్పుకుంటున్నామని వారు తెలిపారు. అయినప్పటికీ వారి రాజీనామాలు ఆమోదం పొందకపోవడంతో ఇప్పుడు అవిశ్వాసం అనే అస్త్రాన్ని వారు సిద్ధం చేసుకున్నారు.

### రెండు కీలక బిల్లులకు ఆమోదం తెలిపిన ఏపీ శాసనమండలి

**విజయవాడ, మార్చి 4 (వార్తా వేదిక సూర్య)**
ఆంధ్రప్రదేశ్ శాసనమండలి రెండు కీలకమైన బిల్లులకు ఆమోదం తెలిపింది. అసైన్డ్ భూముల చట్ట సవరణ బిల్లు, ఏపీ గ్రామ, వార్డు సచివాలయాల పునర్వ్యవస్థీకరణ బిల్లులను మండలి ఆమోదించింది.మంత్రి అనగాని సత్యప్రసాద్ సభలో వివరించిన ప్రకారం, ఈ సవరణ ద్వారా ప్రభుత్వం కేటాయించిన అసైన్డ్ భూములను క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు (సౌర, పవన విద్యుత్ వంటివి) లీజుకు ఇచ్చే అవకాశం లభిస్తుంది. బంజరు లేదా చౌడు భూములుగా ఉండి సాగుకు పనికిరాని అసైన్డ్ భూములకు ఈ లీజు ద్వారా భరోసా లభిస్తుంది. ఎకరాకు ఏడాదికి రూ. 31 వేల లీజు ఇవ్వాలని నిర్ణయించారు. ప్రతి రెండేళ్లకు లీజు మొత్తాన్ని 5 శాతం మేర పెంచుతూ చట్టంలో సవరణ చేశారు.అసైనీదారుల పూర్తి అనుమతితోనే భూములు తీసుకుంటారు. ట్రై-పార్టీ అగ్రిమెంట్ (త్రిపక్ష ఒప్పందం) ద్వారా లబ్ధిదారులకు పూర్తి రక్షణ కల్పిస్తారు. ఈ చట్టంతో రాష్ట్రంలో సుమారు రూ. 10 లక్షల కోట్ల విలువైన క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులు వచ్చే అవకాశం ఉంది. దీనివల్ల 7.5 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని అంచనా.

## యుద్ధం ఖర్చు రోజుకు 7 వేల కోట్లు

**న్యూయార్క్, మార్చి 4 (వార్తా వేదిక సూర్య)**
అమెరికా-ఇరాన్ ఘర్షణలు పశ్చిమాసియాలో యుద్ధ ఆందోళనలను పెంచుతున్నాయి. ఫిబ్రవరి 28న మొదలైన యుద్ధం.. మార్చి 3వ తేదీనాటికి తీవ్రరూపం దాల్చింది. ఇరాన్ సుప్రీం లీడర్ మరణించినా ఇరాన్ పోరాటంలో వెనక్కు తగ్గడం లేదు. ప్రతీకార దాడులు ఉధృతం చేసింది. దీంతో ఈ యుద్ధం నాలుగు వారాలు కొనసాగే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా ప్రకటించారు.ఫిబ్రవరి 28, 2026న అమెరికా పరేషన్ ఎపిక్ ఫ్యూరీ పేరుతో అమెరికా ఇరాన్‌పై యుద్ధం ప్రకటించింది. ఇక ఇజ్రాయెల్ ఆపరేషన్ లయన్ రోర్ పేరుతో ఇరాన్ లక్ష్యాలపై గగన, భూ, సముద్ర దాడులు చేసింది. ఇరాన్‌కు చెందిన 11 నౌకలు ధ్వంసమయ్యాయి. ఇరాన్ అణు కార్యకలాపాలను ఆపమని ట్రంప్ హెచ్చరించగా, ఇరాన్ గల్ఫ్ దేశాలు, ఇజ్రాయెల్ స్థావరాలపై ప్రతీకార దాడులు చేసింది.అమెరికా 20కి పైగా ఆయుధ వ్యవస్థలు ఉపయోగిస్తోంది, యుఎస్ఎస్ గెరాల్డ్ ఆర్ ఫోర్డ్ వంటి వాహక నౌకలు మోహరించింది. ఇరాన్ హెజ్‌బొల్లా, ఇరాక్ మిలీషియాతో కలిసి డ్రోన్, క్షిపణి దాడులు చేస్తోంది. అమెరికా వైపు 6 మంది సైనికులు మరణించారు, మూడు విమానాలు కూలాయి.యుద్ధం ప్రారంభించి5న తొలి 24 గంటల్లో అమెరికా 779 మిలియన్ డాలర్లు (సుమారు రూ.7 వేల కోట్లు) ఖర్చు చేసింది. ముందస్తు యుద్ధ నౌకల మోహరింపునకు మరో 630 మిలియన్ డాలర్లు అంటే రోజుకు 6.5 మిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. ఇజ్రాయెల్ మద్దతుకు 21.7 బిలియన్, ఇతర ఆపరేషన్లకు 9--12 బిలియన్ డాలర్లు వెచ్చించింది. మొత్తం 31--33 బిలియన్ డాలర్లు ఖర్చు చేసిందిట్రంప్ నాలుగైదు వారాలు యుద్ధం కనొసాగుతుందని ప్రకటించారు. అవసరమైతే భూదాడులు చేస్తామని ప్రకటించారు. బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ అమెరికాకు మద్దతు ప్రకటించాయి. అయితే అమెరికా వద్ద క్షిపణి రక్షణ వ్యవస్థలు పరిమితం, ఉక్రెయిన్, ఆసియాకు పంపించారు. యుద్ధం సుదీర్ఘంగా కొనసాగితే నష్టాలు పెరిగి రక్షణ బడ్జెట్ 1.5 ట్రిలియన్ డాలర్లకు పెరగవచ్చు.ఆయుధ నష్టాలు, సాంకేతిక లోపాలు ఆందోళనకరం. ఇరాన్ సైప్రస్, గల్ఫ్ లక్ష్యాలపై దాడులు పెంచుతోంది. జెనీవాలో పరోక్ష చర్చలు జరుగుతున్నా, యుద్ధం అనివార్యమని ట్రంప్ హెచ్చరిస్తున్నారు.

**దీర్ఘకాలం కొనసాగే అవకాశం**

అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్ పెట్టిన అణుచిచ్చు.. నాలుగు రోజులుగా గల్ఫ్ దేశాలను దహించి వేస్తోంది. మొన్నటి వరకు కలిసి ఉన్న దేశాలు ఇప్పుడు పరస్పర దాడులతో ఆందోళన చెందుతున్నాయి. ఇరాన్ అణు కార్యక్రమాలు ఆపాలని డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై చేపట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'తో ఇరాన్ సుప్రీం లీడర్ హయతుల్లా ఖమేనీ మరణించాడు. దీంతో ఇరాన్ ప్రతిదాడులు చేస్తోంది. గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలు, ఇజ్రాయెల్‌ను టార్గెట్ చేసింది. దీంతో అమెరికా అప్రమత్తమైంది. ఈ యుద్ధం ఇప్పడే ముగియదని మరో నాలుగు నుంచి ఐదు వారాలు కొనసాగుతుందని ట్రంప్ ప్రకటించారు. ఇరాన్ అణ్వాయుధాల తయారీని ఆపకపోవటం, అమెరికా ఆస్తులను లక్ష్యంగా చేసుకునే సామర్థ్యం గల క్షిపణులను కలిగి ఉంచటంతో ఈ దాడులు తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. మునుపటి హెచ్చరికలను ఇరాన్ నిర్లక్ష్యం చేసినందుకు దాని మిసైల్ వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేయడమే ప్రధాన లక్ష్యమని ట్రంప్ హెచ్చరించారు.ఇరాన్ అణ్వాయుధాల కార్యక్రమాన్ని పూర్తిగా అంగీకరించడం లేదని, దాని కొనసాగడం ప్రపంచ భద్రతకు తీవ్ర ముప్పుగా మారుతోందని ట్రంప్ వాదించారు. ఇరాన్ దగ్గర అమెరికా స్థావరాలు, ఆర్థిక మూలాలపై దాడి చేసే దీర్ఘ పరిధి క్షిపణులు ఉన్నాయని, వాటిని నాశనం చేయడమే ఈ ఆపరేషన్ ఉద్దేశమని చెప్పారు. ఇరాన్‌కు ఇచ్చిన మునుపటి హెచ్చరికలను బేఖాతరుగా పట్టించుకోవడం ఈ దీర్ఘకాల దాడులకు కారణమని ఆయన స్పష్టం చేశారు.ప్రస్తుత దాడులు మరో నాలుగు నుంచి ఐదు వారాలు పరిమితి లేకుండా సాగుతాయని అమెరికా రక్షణ మంత్రి కూడా ప్రకటించారు. ఇప్పటికే ఇరాన్‌లో 200 మంది మరణించినా, ఇరాన్ రిపబ్లిక్ గార్డ్ కార్ప్స్(ఐఆర్‌జీసీ), మిలిటరీ దళాలు ఆయుధాలు వదలితే క్షమించి వదిలేస్తామని ట్రంప్ పిలుపునిచ్చారు. లేకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని, దౌత్య మార్గాలు తెరిచే ఉన్నా సైనిక చర్యలు ప్రధానమని చెప్పారు. అమెరికా సైనికుల్లో కొందరు మరణించినా యుద్ధం ముందుకే సాగుతుందని ఆయన ధైర్యంగా ప్రకటించారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ, మాజీ ప్రధాని మరణాల తర్వాత అమెరికా--ఇజ్రాయెల్ సంయుక్త దాడులు బాలిస్టిక్ మిసైల్ కేంద్రాలు, అణు స్థావరాలపై బిట్ స్టెల్త్ బాంబర్లతో జరుగుతున్నాయి. ఇరాన్ ప్రతిదాడులు యూఏఈ, ఖతార్‌లోని అమెరికా బేస్‌లపై కురిపించగా, మూగ్గురు అమెరికన్ సైనికులు మరణించారు. ఈ ఆపరేషన్ ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని పూర్తిగా బలహీనపరచడానికి రూపొందించబడిందని అమెరికా సెంట్రల్ కమాండ్ పేర్కొంది.ఇరాన్ అణు కార్యక్రమం ప్రపంచ భద్రతకు హెచ్చరిక సంకేతాలు ఇస్తోందని ట్రంప్ వాదనలు సూచిస్తున్నాయి. మిసైల్ వ్యవస్థ ధ్వంసం ద్వారా ఇరాన్ ప్రాంతీయ ఆధిపత్యాన్ని అరికట్టాలనే ఉద్దేశం స్పష్టంగా కనిపిస్తోంది. దీర్ఘకాల దాడులు మధ్యప్రాచ్య ఆర్థిక వ్యవస్థలు, చమురు ధరలను ప్రభావితం చేస్తాయి. ఓమాన్ మధ్యవర్తిత్వంతో జెనీవాలో జరిగే చర్చలు సఫలమైతే యుద్ధం ఆగే అవకాశం ఉంది. మరోవైపు రష్యా, చైనా దాడులను వెంటనే ఆపమని పిలుపునిచ్చాయి. యూరోపియన్ యూనియన్ శాంతి చర్చలకు మద్దతు తెలపడం తోపాటు అణు అంబాగోచా భయం వ్యక్తం చేసింది.

## మూడు నెలల్లో మూడు దేశాలపై దాడులు

**న్యూయార్క్, మార్చి 4 (వార్తా వేదిక సూర్య)**
అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్.. 2026లో నెలకొకరనిని టార్గెట్ చేస్తున్నాడు. ఏడాది పాలన పూర్తి కావడంతో తనలోని యుద్ధ కాంక్షను బయటపెట్టిన ట్రంప్ అమెరికా ప్రయోజనాల కోసం యుద్ధం చేస్తున్నాడు. యుద్ధాలు ఆపుతానని గద్దెనెక్కిన నేత.. జరుగుతున్న యుద్ధాలు ఆపకుండా.. కొత్త యుద్ధాలు మొదలు పెట్టాడు. జనవరి నుంచి మార్చి 1 వరకు ముగ్గురిని టార్గెట్ చేశాడు. వెనిజుల్లా అధ్యక్షుడు నికోలస్ మదురోను ట్రంప్ ఈ ఏడాది జనవరిలో టార్గెట్ చేశాడు. వెనెజువెలాలోని ఆయిల్ నిల్వల కోసం ఆ దేశ అధినేతను సైలెంట్‌గా కిడ్నాప్ చేయించాడు. ఇక తమ దేశంలోకి డ్రగ్స్ అక్రమంగా సరఫరా చేస్తున్నాడని మెక్సికోకు చెందిన లార్డ్ ఎల్ మెంచోను ట్రాప్ చేసి ఫిబ్రవరిలో హతమార్చాడు. ప్రియురాలును ట్రాప్ చేసి మెంచోను హతమార్చారు. ఇక తాజాగా ఇరాన్ టాప్ లీడర్ ఖమేనీని మట్టుబెట్టాడు. అణ్వాయుధాలు తయారు చేస్తున్నాడన్న సాకుతో ఇజ్రాయెల్‌తో కలిసి దాడులు చేశాడు. చివరకు హతమార్చాడు.ఈ టార్గెట్లు రాజకీయ, డ్రగ్స్, మతపరమైన తీవ్రవాదానికి చిహ్నాలు. అమెరికా ఇప్పుడు 'హిట్ లిస్ట్' రక్షణ, వాణిజ్య ఆధారాలు, మానవ హక్కుల ఉల్లంఘనలపై దృష్టి పెడుతోంది. ఈ వ్యూహం ద్వారా వాసింగ్టన్ తన ప్రభావాన్ని పునరుద్ధరిస్తూ, ప్రత్యర్థులకు హెచ్చరికలు జారుస్తోంది.ఇక ట్రంప్ తర్వాతి లక్ష్యం ఉత్తర కొరియా అని విశ్లేషకులు భావిస్తున్నారు. కిమ్ అణు కార్యకలాపాలు, మిస్సైల్ పరీక్షల కారణంగా దాడి చేసే అవకాశం ఉంది. ఉక్రెయిన్, రష్యా యుద్ధం నేపథ్యంలో రష్యాపైనా దాడికి అవకాశాలు లేకపోలేదని భావిస్తున్నారు. రష్యాపై సైబర్ దాడులకు ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇక తర్వాతి లక్ష్యం చైనా. చైనా - తైవాన్ ఉద్రిక్తతలు, దక్షిణ చైన సముద్రం వివాదాలు లక్ష్యంగా మారవచ్చు. మధ్యప్రాచ్యంలో హమాస్, హిజ్బుల్లా సంబంధాలు కొత్త టార్గెట్లకు దారి తీస్తాయి.అమెరికా దుందుడుకు చర్యలతో మిత్రరాజ్యాలకు ఇబ్బందులు లేకపోయినా.. ప్రత్యర్థులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి విమర్శలు, వాణిజ్య యుద్ధాలు పెరిగే ప్రమాదం ఉంది. అమెరికా ఈ మార్గంలో స్వయం రక్షణను సాకుగా చూపుతోంది.

## రంగంలోకి నాగబాబు...

**హైదరాబాద్, మార్చి 4 (వార్తా వేదిక సూర్య)**
మెగా బ్రదర్ నాగబాబు త్వరలో మంత్రి కానున్నారు. ఇప్పటికే ఆయనను మంత్రివర్గంలోకి తీసుకుంటామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. అందులో భాగంగా గత ఏడాది ఆయన ఎమ్మెల్సీ అయ్యారు. అయితే ఆయన అనుకున్న స్థాయిలో వాయిస్ వినిపించడం లేదని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎందుకు ఎదుర్కోలేకపోతున్నారని స్వయంగా పవన్ కళ్యాణ్ ప్రశ్నించేసరికి నాగబాబు అప్రమత్తమయ్యారు. అప్పటినుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేయడం ప్రారంభించారు. వరుసగా వీడియోలు విడుదల చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గట్టిగానే నిలదీస్తున్నారు. తాజాగా ఓ వీడియో విడుదల చేశారు. కర్మ చుట్టూ ఆయన కామెంట్స్ కొనసాగాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని కర్మ విడిచిపెట్టదు అని ఆయన తేల్చి చెప్పారు.ఇటీవల శాసనమండలిలో నెయ్యి కల్తీ వ్యవహారంపై చర్చ జరిగిన సంగతి తెలిసిందే. అయితే అర్ధాంతరంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆందోళనతో మండలిలో చర్చ ముగిసింది. అందుకే తనకు ఏ అవకాశం రాలేదని.. మాట్లాడలేకపోయానని.. అందుకే ఈ ప్రత్యేక వీడియో విడుదల చేయాల్సి వచ్చిందని చెప్పుకొచ్చారు నాగబాబు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్పుల మీద తప్పులు చేసిందని.. నెయ్యి కల్తీ చేశారని.. టికెట్ల జారీలో కూడా అవినీతి జరిగిందని.. వీటన్నింటికీ మూల్యం చెల్లించుకోక తప్పదని.. కర్మ ఎవరిని విడిచి పెట్టదు అని కొన్ని ఆధ్యాత్మిక మాటలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఓ రేంజ్ లో వేసుకున్నారు నాగబాబు. అయితే నాగబాబు వీడియో జనసైనికులకు బాగానే తాకింది. ఇకనుంచి టీటీడీ లడ్డు వ్యవహారంలో జనసేన సైతం విరుచుకు పడే పరిస్థితి కనిపిస్తోంది.మొన్న ఆ మధ్యన పవన్ కళ్యాణ్ పార్టీ శ్రేణులను గట్టిగానే హెచ్చరించిన సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వం అంటే ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమే కాదు అని.. అందులో జనసేన సైతం ఉందన్న విషయాన్ని గ్రహించుకోవాలని హెచ్చరించిన సంగతి తెలిసిందే. సినిమా పరిశ్రమపై మాట్లాడేవారు సైతం లడ్డు వివాదంపై ఎందుకు మాట్లాడడం లేదని పవన్ ప్రశ్నించినట్లు ఆ మధ్యన కామెంట్స్ వినిపించాయి. పవన్ కళ్యాణ్ ఓ దశలో మెగా బ్రదర్ నాగబాబు పై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. అప్పటినుంచి నాగబాబు వీడియోలు విడుదల చేస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడుతున్నారు. పవన్ కళ్యాణ్ ఆగ్రహం బాగానే పనిచేస్తుందన్న కామెంట్స్ ఇప్పుడు వినిపిస్తున్నాయి. మొత్తానికి అయితే మెగా బ్రదర్ నాగబాబు వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## 26 లక్షల మంది ఉచిత ప్రయాణం

**విజయవాడ, మార్చి 4 (వార్తా వేదిక సూర్య)**
ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తోంది. గత ఏడాది ఆగస్ట్ నుంచి స్త్రీశక్తి పథకం ద్వారా దీనిని అమలు చేస్తోంది. ఈ పథకంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళల రద్దీ ఒక్కసారిగా పెరిగిపోయింది. ఈ క్రమంలో ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.ఏపీ ప్రభుత్వం స్త్రీశక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని కల్పిస్తోన్న విషయం తెలిసిందే. గత ఏడాది ఆగస్టు 15 నుంచి ఈ పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం అమలుతో మహిళలు రాష్ట్రంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. దీంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళల రద్దీ విపరీతంగా పెరిగిపోయింది. ఆర్టీసీ బస్సుల్లో ఆక్యుపెన్సీ 92 శాతం దాటుతోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య పెరగ్గా.. ఉద్యోగం, విద్య వ్యాపార అవసరాల కోసం వారికి ఫ్రీ బస్సు జర్నీ ఉపయోగపడుతుంది. ఇక పురుష ప్రయాణికులు మాత్రం ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో భారీగా తగ్గారు. ఈ క్రమంలో స్త్రీశక్తి పథకం అమలుపై ఏపీ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది.ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆర్టీసీ బస్సుల్లో రద్దీ ఎక్కువైంది. దీంతో త్వరలో కొత్త బస్సులను తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఏపీఎస్ఆర్టీసీ అధికారులు స్పష్టం చేశారు. అదనంగా తీసుకురానున్న ఈ బస్సులతో రద్దీ తగ్గుతుందని ప్రకటించారు. దీని వల్ల మహిళలకు మెరుగైన ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి రానుంది. బస్సుల్లో రద్దీ వల్ల మహిళల మధ్య వాగ్వాదాలు చోటుచేసుకోవడం, కండక్టర్లతో గొడవ వంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. కొత్త బస్సుల రాకతో మహిళలకు రద్దీ లేని ప్రయాణ సౌకర్యం రానుంది. ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆర్టీసీకి కూడా ఆదాయం పెరుగుతోంది. ప్రభుత్వం నుంచి రీయింబర్స్‌మెంట్ రూపంలో ఇప్పటివరకు రూ.1,714 కోట్లు అందాయి.గత ఏడాది ఆగస్టులో స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభంగా.. అప్పటినుంచి డిసెంబర్ వరకు రోజు సగటున 25 లక్షల మంది మహిళలు ప్రయాణించారు. అయితే ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి 26 లక్షలకు సంఖ్య పెరిగింది. ఇక మగ ప్రయాణికుల సంఖ్య ఏకంగా 37 శాతానికి పడిపోయింది. అటు మహిళలు లేకపోయినా కండక్టర్లు ఇన్సెంటివ్స్ కోసం ఉచిత బస్సు టికెట్లు కొడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి దీంతో ఇలాంటివారిపై చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటివారిని గుర్తించేందుకు తనిఖీలు చేపడుతున్నారు.

## మే11 నుంచి జనగణన...

**హైదరాబాద్, మార్చి 4 (వార్తా వేదిక సూర్య)**
దేశవ్యాప్తంగా జరగనున్న జాతీయ జనాభా గణన (జనగణన) ప్రక్రియలో భాగంగా తెలంగాణలో తొలి దశ పనులను పకడ్బందీగా నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా మే 11 నుంచి జూన్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఇళ్లు, ఇతర కట్టడాల వివరాలను నమోదు చేసే కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో జిల్లా కలెక్టర్లు, అన్ని శాఖల కార్యదర్శులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, కీలక మార్గదర్శకాలు జారీ చేశారు.ఈసారి జనగణన ప్రక్రియలో ఒక చారిత్రాత్మక మార్పు చోటుచేసుకోనుంది. దేశ చరిత్రలోనే మొదటిసారి జనాభా లెక్కలను పూర్తిస్థాయి డిజిటల్ విధానంలో చేపట్టనున్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ ద్వారా నేరుగా స్మార్ట్‌ఫోన్లలో వివరాలను నమోదు చేస్తారు. ఇది సమాచార సేకరణలో వేగాన్ని, కచ్చితత్వాన్ని పెంచుతుంది. అంతేకాకుండా, పౌరులు తమ వివరాలను తామే స్వయంగా నమోదు చేసుకునేందుకు "సెల్ఫ్-ఎన్యూమరేషన్" పేరిట ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను కూడా అందుబాటులోకి తేనున్నారు. ఈ ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ మే 11కి 15 రోజుల ముందు నుంచే ప్రారంభమవుతుందని సీఎస్ రామకృష్ణారావు తెలిపారు.

**పక్కాగా వివరాలు నమోదు చేయాలి: సీఎస్**

క్షేత్రస్థాయిలో వివరాల సేకరణలో ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం ఉండకూడదని సీఎస్ స్పష్టంగా ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామం, మండలం భౌగోళిక సరిహద్దులను కచ్చితంగా నిర్ధారించుకోవాలని సూచించారు. మారుమూల గిరిజన తండాలు, పట్టణాల్లోని మురికివాడలతో సహా రాష్ట్రంలోని ఏ ఒక్క కట్టడాన్ని కూడా వదిలిపెట్టకుండా జాబితాలో చేర్చాలని ఆయన స్పష్టం చేశారు. ఈ బృహత్కార్యక్రమం విజయవంతం కావడానికి గణకులు, పర్యవేక్షకులకు నాణ్యమైన శిక్షణ ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు.ఈ సమావేశంలో పాల్గొన్న జనాభా లెక్కల విభాగం రాష్ట్ర సంచాలకురాలు భారతీ హోళికెరి, డేటా సేకరణ కోసం రూపొందించిన మొబైల్ యాప్ పనితీరు, సమాచార భద్రతకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ప్రతి ఒక్కరి బాధ్యతలను ఆమె విశదీకరించారు. ఈ డిజిటల్ విధానం వల్ల సమాచార సేకరణలో పారదర్శకత పెరగడంతో పాటు, భవిష్యత్ ప్రభుత్వ పథకాల రూపకల్పనకు కచ్చితమైన గణాంకాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

## బహ్రెయిన్‌లో చిక్కుకుపోయిన 150 మంది

**హైదరాబాద్, మార్చి 4 (వార్తా వేదిక సూర్య)**
గల్ఫ్ దేశాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా బహ్రెయిన్‌లో సుమారు 150 మంది తెలుగువారు చిక్కుకుపోయారు. ఇరాన్-అమెరికా మధ్య యుద్ధ వాతావరణం నెలకొనడంతో విమాన సర్వీసులు రద్దు కావడమే ఇందుకు కారణం. బాధితుల్లో హైదరాబాద్‌కు చెందిన ఏడుగురు సభ్యుల బృందం కూడా ఉంది. తమను స్వదేశానికి తరలించేందుకు తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.హైదరాబాద్ రాంనగర్‌కు చెందిన ఏడుగురు సభ్యుల బృందం గడిచిన ఫిబ్రవరి 24న బహ్రెయిన్ రాజధాని మనామాకు వెళ్లింది. వీరిలో కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం రాష్ట్ర నాయకుడు గోనె సాల్మన్ రాజు కూడా ఉన్నారు. వీరంతా ఫిబ్రవరి 28న తిరిగి భారత్‌కు రావాల్సి ఉండగా, ఎయిర్‌పోర్టులో ఉన్న సమయంలోనే విమానాలను రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.దీంతో తమతో పాటు ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన సుమారు 150 మంది వరకు ఎయిర్‌పోర్టులోనే చిక్కుకున్నట్లు సాల్మన్ రాజు తెలిపారు. వారంతా ప్రస్తుతం ఎయిర్‌పోర్టుకు సమీపంలోని తెలుగు ప్రవాసీయుల ఇళ్లల్లో ఆశ్రయం పొందుతున్నట్లు పేర్కొన్నారు. తమను సురక్షితంగా భారత్‌కు తరలించేందుకు ప్రభుత్వం ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్లకు ఫోన్ చేసినా ఎవరూ స్పందించడం లేదని సాల్మన్ రాజు ఆవేదన వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి మాదిగలకు రాజ్యసభ స్థానం కేటాయించాలని డిమాండ్

- నల్ల చంద్ర స్వామి మాదిగ ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు
- తెలంగాణలో మాదిగల జనాభా శాతం ఎక్కువ అందుకే రాజ్యసభ సీటు కేటాయించాలని కోరుతున్నాం: దుబ్బ రామకృష్ణ మాదిగ ఎమ్మార్పియస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు






**యాదాద్రి భువనగిరి మార్చి 4 వార్తా వేదిక సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం స్థానిక యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు ఎం ఆర్ పి ఎస్అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మరియు ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగలు మాట్లాడుతూ... " కాంగ్రెస్ నుండి మాదిగలకు ఒక రాజ్యసభ స్థానాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు అందుకు రేవంత్ రెడ్డి పూర్తి బాధ్యత తీసుకోవాలని కోరారు. గతంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం దేశంలోనే మొట్ట మొదలు అమలు చేస్తానని మాట ఇచ్చి నిల బెట్టుకున్నందుకు గౌరవ రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలు కు రాజ్యసభ స్థానాన్ని కేటాయించాలని అందుకు పూర్తి బాధ్యత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి బాధ్యతగా తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ కి మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ,ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,ఎమ్మార్పియస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికల దేవేందర్ మాదిగ, వివిధ మండలాల నాయకులు రామస్వామి మాదిగ, మైలారం జంగయ్య మాదిగ,కే ఉపేందర్ మాదిగ, బొర్రా నర్సింహ్మా మాదిగ, మైసయ్య మాదిగ, నరేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరి పల్లి, బీసీ కాలనీలో నిషేధిత జాబితాలో ఇండ్ల బాధితులను కలిసిన బీజేపి నాయకుడు రచ్చ శ్రీనివాస్







**యాదగిరిగుట్ట, మార్చి 4 (వార్త వేదిక సూర్య):** పేదల భూములను, ఇండ్లను లాక్కోవడానికి ఈ ప్రభుత్వం ఏర్పడిందా అని రచ్చ శ్రీనివాస్, కర్రె ప్రవీణ్ అన్నారు. బుధవారం యాదగిరిగుట్ట బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని యాదగిరిపల్లి,బీసీ కాలనీలో ఉన్నటువంటి నిషేధిత జాబితాలో ఉన్న ఇండ్ల బాధితులను కలిశారు. ఈ సందర్భంగా స్టేట్ కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల కడుపు కొట్టడానికే ఈ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు. పట్టణంలో ఇందిరా కాలనీ, బీసీ కాలనీ, యాదగిరి పల్లి లోని ఈ మూడు కాలనీలలో సుమారు 762 ఇండ్లను నిషేధిత జాబితాలోకి చేర్చింది. నిషేధిత జాబితా వల్ల తమ ఇండ్లను అమ్మడం గాని ,కొనడం గాని ,లోన్ తీసుకోవడం గాని జరగదు. దీనివలన ఆపద కష్టం వచ్చినా కూడా ఆ యొక్క ఇల్లుని యజమాని అమ్మడానికి వీలు లేదు. ఇది ప్రభుత్వం చేస్తున్నటువంటి దుర్మార్గం అయినటువంటి చర్య దీని ద్వారా సుమారు 762 కుటుంబాలు రోడ్డు మీద పడతాయి. ఆ కట్టిన ఇల్లు కూడా విలువ లేకుండా పోతుంది. మున్సిపల్ టాక్స్ ను ముక్కు పిండి వసూలు చేస్తున్నప్పుడు ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరించడం నిజంగా సిగ్గుచేటు, పేదల భూములను ఇండ్లను లాక్కోడానికే ఈ ప్రభుత్వం ఏర్పడిందా అని ప్రశ్నించారు. ఇప్పటికే రియల్ ఎస్టేట్ లేక కొన్ని లక్షల మంది ప్రజలు వ్యాపారస్తులు రోడ్డు మీద పడ్డారు, ఇలాంటి చర్యల ద్వారా బతికి ఉండగానే ప్రాణం తీసేటట్టు ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుంది,కావున తక్షణం స్థానిక ఎమ్మెల్యే మరియు అధికారి యంత్రాంగం వీటన్నిటిని రెగ్యులర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొనడం జరిగింది.లేనిపక్షంలో అందరు బాధితులతోటి భారీ నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి జిల్లా భానుచందర్ , సీనియర్ నాయకులు బోడ సురేష్, కార్యదర్శి లు దొమ్మాట ప్రభాకర్ ,ఆలేటి కర్ణ, సురేష్, బోడ బుచ్చి బాబు, వాల్మీకి అజయ్, నరేష్, చైతన్య, వంశీ, అనిల్, శ్యామ్, ప్రవీణ్, నిఖిల్, రమేష్ , విజయ్ , శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు

# జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు

▸▸ డప్పు దరువులతో జగ్గారెడ్డి తీన్మార్ స్టెప్పులు





**సంగారెడ్డి,వార్త వేదిక సూర్య ప్రతినిధి మార్చి 4 :** సంగారెడ్డిలో ఏటా మాదిరిగానే ఈసారి కూడా మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆధ్వర్యంలో హోలీ వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. రామ్ మందిర్ నుంచి పాత బస్టాండ్ వద్ద తన బాల్య మిత్రులు, ప్రజల మధ్య ఆయన రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. వేడుకల్లో భాగంగా బ్యాండ్ మేళాల మధ్య జగ్గారెడ్డి వేసిన డాన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, మిత్రులతో కలిసి ఉత్సాహంగా గడిపిన ఈ సంబరాలు పట్టణంలో కోలాహలం నింపాయి. పట్టణ వీధుల్లో డప్పు దరువు డీజే తీన్మార్ స్టెప్పులతో జగ్గారెడ్డి సందడి చేశారు. ప్రతి ఒక్కరికి సాధారణ రంగులు పూస్తూ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు తోపాజి అనంత కిషన్, కూన సంతు, యువకులు, చిన్నారులు పట్టణవాసులు పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్ అనురాగ్ జయంతిని మర్యాదపూర్వకంగా కలిసిన సామేల్



**మోత్కూరు, మార్చి 04 (వార్తా వేదిక సూర్య):** ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్ గా నియమితులైన అనురాగ్ జయంతిని బుధవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న అన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి జిల్లాను రాష్ట్రంలోనే ముందు వరుసలో నిల బెట్టేందుకు కృషి చేయాలని కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు సామేల్ తెలిపారు.

# అంత్యక్రియల్లో పాల్గొన్న వాకిటి అనంతరెడ్డి



**వలిగొండ: మార్చి 4 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పుల యాదయ్య కుమార్తె ఐశ్వర్య ,మనవరాలు ఝాన్సీ, మనుమడు పండు మృతి చెందడంతో బుధవారం కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి యాదయ్య కుటుంబాన్ని ఓదార్చి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సామ రాంరెడ్డి, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ రసూల్, నాయకులు పులిపలుపుల రాములు తదితరులు పాల్గొన్నారు.

# శివుని మాలలు ధరించిన శ్రీ రామలింగేశ్వర స్వామి భక్తులు



**మోత్కూరు, మార్చి 04 ( వార్త వేదిక సూర్య):** ఈ నెల 3 నుంచి 10 వరకు జరుగుతున్న శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు బుధవారం రామలింగేశ్వర స్వామికి మాలలు ధరించి తమ భక్తిని చాటుకున్నారు. బ్రహ్మోత్సవాలు వచ్చినప్పుడల్లా ప్రతి సంవత్సరం వారం రోజులపాటు శివుని మాలలు ధరిస్తామని ఆలయ కమిటీ చైర్మెన్ గుండగోని రామచంద్రుగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు బుర్ర యాదయ్య, సభ్యులు బయ్యని రాజు, మందుల సురేష్, గుండు శ్రీను నేత, బుర్ర కృష్ణ, ఉయ్యాల అంజయ్య, బుర్ర నర్సయ్య, బిళ్ళపాటి మహేందర్ రెడ్డి. జనిగల శ్రీను, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలో 8 మంది గైర్హాజరు



**మోత్కూరు, మార్చి 04 (వార్తా వేదిక సూర్య) :** ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్ష లో జనరల్ గ్రూప్ లో 362 మంది విద్యార్థులకు, 356 మంది, హాజరయ్యారని, ఆరుగురు హాజరు కాలేదని ఒకేషనల్ గ్రూప్ లో 95 మంది విద్యార్థులకు 93 మంది విద్యార్థులు హాజరయ్యారని ఇద్దరు హాజరు కాలేదని ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ సూపరింటెంట్ పి విజయలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# పదోతరగతి విద్యార్థులకు పరీక్షల మెటీరియల్ పంపిణీ



**మోత్కూరు, మార్చి 04 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని పాటిమట్ల, దాచారం గ్రామాల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు రాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం పరీక్షల మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు ఉదయ్ రెడ్డి మాట్లాడుతూ బాల్య దశలోనే విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత లక్షణాలను ఎంచుకొని ముందుకు సాగాలని కోరారు.ఈ పరీక్షలలో10/10 ఫలితాలను సాధించే విద్యార్థులందరికీ 5000 రూపాయలు నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు.ఉన్నత విద్య కోసం పేద విద్యార్థులకు ఇబ్బందులు అయ్యే ఖర్చులు కూడా తమ ఫౌండేషన్ అన్ని రకాలుగా సహకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు మనోజ్ రెడ్డి కోఆర్డినేటర్ పూజిత్, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్ వెంకటేశం,ఉపాధ్యాయులు నర్మద వీరయ్య, దర్శనం వెంకన్న, ముక్కాముల లింగమల్లు ,చిరుమర్తి యాదయ్య, ఆనంద్ కుమార్, కవిత , కృష్ణవేణి నాగరాజు బండారు మల్లయ్య , సైదులు, యగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# చైర్మెన్, వైస్ చైర్మెన్ కౌన్సిలర్లకు సన్మానం



**మోత్కూరు, మార్చి 04 (వార్తా వేదిక సూర్య):** ఇటీవల మోత్కూరు మున్సిపల్ చైర్మెన్,బాధ్యతలుగా స్వీకరించిన గడ్డం స్వప్న సోమ నర్సయ్య వైస్ చైర్మెన్ గా పల్లెర్ల వెంకన్న గుప్తా లతో కౌన్సిలర్లు మొగుళ్ల అనురాధ, గనగాని శైలజ, నల్ల మధు, కారుపోతుల వెంకన్న లను బుధవారం మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం (పల్లె దావఖానా) వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్లు త్రివేణి ఊర్మిళ, ఊర్మిళ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హోలీ సంబరాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వాణి భరత్ గౌడ్





**యాదగిరిగుట్ట మార్చి 3 (వార్త వేదిక సూర్య ):** యాదగిరిగుట్ట పట్టణంలో హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. యువత, పిల్లలు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, మున్సిపల్ సిబ్బందితో, స్థానిక ప్రజలతో కలిసి హోలీ సంబరాలు జరుపుకున్నారు. మరియు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రధాన వీధులు రంగుల మయమయ్యాయి.

# శ్రీ రామలింగేశ్వర స్వామిని గరుడ సేవ వాహనంపై ఊరేగింపు



**మోత్కూరు, మార్చి 04( వార్తా వేదిక సూర్య ):** మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోనీ శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం గరుడ సేవ వాహనాన్ని మోత్కూరు మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న ,దేవాలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రుగౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ రామలింగేశ్వర స్వామి కృపకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రజలను కోరారు. ఈ గరుడసేవ వాహనం పద్మశాలీ కాలనీ, డ్రైవర్స్ కాలనీ,,శ్రీ వెంకటేశ్వర కాలనీ,వడ్డెర కాలనీ, సుందరయ్య కాలనీ, అంగడి బజార్, మున్సిపాలిటీ కార్యాలయం, శ్రీకాంత్ చారి చౌరస్తా ( చెరువుకట్ట ) ఊరేగింపు గా నిర్వహించారు. భక్తులు మంగళ హారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ఉపాధ్యక్షులు, బుర్ర యాదయ్య, ఆలయ కమిటీ సభ్యులు బయ్యని రాజు, ఉయ్యాల అంజయ్య, బుర్ర కృష్ణ,,గుండు శ్రీను, మందుల సురేష్, ,బుర్ర నర్సయ్య,, జంజూరి బిక్షపతి, జెనిగల శ్రీను, బిళ్ళపాటి మహేందర్ రెడ్డి, పట్టూరె శివ, బోయిని వెంకన్న, వంగాల బాబు, పాలోజు శేఖరాచారి, బండేలరవి, ,పోచం అంజయ్య , తొట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# 10న శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం 14వ వార్షికోత్సవం



**. మోత్కూరు, మార్చి 04 ( వార్త వేదిక సూర్య);** మండలంలోని రాగిబావి గ్రామంలో ఈనెల 10న శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం 14వ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ దేవాలయ కమిటీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. 10 ఉదయం 8గంటలకు మంగళ వాయిద్యాలు, మామిడి తోరణాలు దేవాలయం అలంకరణ 9 గంటలకు ఆంజనేయస్వామికి సింధూరంతో అలంకరణ 10 గంటలకు గ్రామదేవత , బొడ్రాయి, శీతల పరమేశ్వరికి జలాభిషేకం, అలంకరణ, దూప, దీప నైవేద్యాలతో యజ్ఞం నిర్వహిస్తున్నట్లు పేర్కొంది.

యజ్ఞంలో పాల్గొనే భక్తులు ముందుగా 1016 రూపాయలు చెల్లించి తమ పేర్లను యజ్ఞాచార్యులు భాస్కర పట్ల శివానంద శర్మ వద్ద నమోదు చేసుకోవాలని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. మధ్యాహ్నం 1:30 గంటలకు అన్నదానం నిర్వహించడంతోపాటు సాయంత్రం 5గంటలకు బొడ్రాయికి బోనాలను సమర్పించనున్నట్లు చెప్పారు. భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్





**యాదగిరిగుట్ట మార్చి 4 (వార్త వేదిక సూర్య ) :** బుధవారం రోజున యాదగిరిగుట్ట లో గల ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు పరీక్షలు రాస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ...మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను, సీసీ కెమెరా వ్యవస్థను పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో విద్యా ర్థులు పరీక్షలు రాసేలా చూడాలన్నారు. మాల్ ప్రాక్టీస్ కి ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జవాబు పత్రాల రవాణాకు పటిష్ట భద్రతా చర్యలు తీసు కోవాలని తెలిపారు. పరీక్షలు పూర్తయ్యేంతవరకు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్త కుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి లో హోలీ సంబరాల్లో జర్నలిస్టులు



**సంగారెడ్డి, మార్చి 4 (వార్త వేదిక సూర్య ) :** సంగారెడ్డి జిల్లా రామ్ మందిర్ వద్ద టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి నిర్వహించిన హోలీ సంబరాల్లో జర్నలిస్ట్ మిత్రులు పాల్గొన్నారు. జగ్గారెడ్డి కి హోలీ శుభాకాంక్షలు జర్నలిస్టులు తెలిపారు. ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుతూ రంగులు చల్లుకున్నారు. అనంతరం హోలీ వేడుకలు పండగ వాతావరణం లా కనువిందు చేశాయి.డాన్సులు, డీజే లతో చిందులు వేశారు. పట్టణ ప్రజలు హోలీ సంబరాలు ఆనందంగా పండుగను జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి పట్టణ జర్నలిస్టులు పాల్గొన్నారు.



## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన సర్పంచ్ పృథ్వీ




**వలిగొండ ,మార్చి 4 (వార్తా వేదిక సూర్య) :** వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ఎన్జీఈఆర్ఎస్ నిధులు 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ సలిగంజి పృధ్వీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోలబోయిన లింగస్వామి, వార్డు మెంబర్లు గాజుల లక్ష్మమ్మ, పాలకూర్ల బాలమ్మ, సంగిశెట్టి సంతోష ,మంటిపల్లి నరేష్, కారోబార్ వనం జనార్ధన్, కాంగ్రెస్ నాయకులు పాలకూర్ల మల్లేశం, అంజయ్య, చిల్లర స్వామి, బిజెపి నాయకులు పోలబోయిన శేఖర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారాన్ని అడ్డం పెట్టుకుని గెలిచారు

**❖ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**



**నల్లగొండ టౌన్, మార్చి 4,(వార్తా వేదిక సూర్య) :** కాంగ్రెస్ పార్టీ అధికార బలంతో, పోలీసు యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకొని మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించారు. బుధవారం ఆయన నకిరేకల్ లో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో చాలా మున్సిపాలిటీల్లో ఎక్స్ అఫిషియో అస్త్రాన్ని ఉపయోగించి మున్సిపాలిటీలను కైవసం చేసుకు ఒదన్నారు. వార్డులు, డివిజన్ల వారీగా చూస్తే 40 శాతం స్థానాలను బీఆర్ఎస్ కైవసం చేసు కుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చే రెండేళ్లు గడిచినా ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఏ ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు.

ఎన్నికలప్పుడు మాత్రమే కాంగ్రెస్ కు అభివృద్ధి గుర్తుకొస్తుందని.. ఓట్ల కోసం హడావుడిగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసి ప్రజలను మోసం చేస్తుందని దుయ్యబట్టారు. ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఎమ్ ఎన్ ఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆవుల మహేష్ యాదవ్

**సంగారెడ్డి, మార్చి 4 (వార్త వేదిక సూర్య) :** ఏం ఎన్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆవుల మహేష్ యాదవ్ ఎన్నికయ్యారు.సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ కు చెందిన ఆవుల మహేష్ తెలంగాణ రాష్ట్రానికి మూఢనమ్మకాల నిర్మూలన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.ఇటీవల జరిగిన రాష్ట్ర కమిటీ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శి పదవికి నలుగురు పోటీపడగా అత్యధిక మెజారిటీతో ఆవుల మహేశ్ గెలుపొ ందారు. గత ఐదు సంవత్సరాలుగా డా. బైరి నరేష్ తో కలిసి నడుస్తున్న మహేష్ మూఢనమ్మకాల నిర్మూలన కోసం హైదరాబాద్ కేంద్రంగా విశేషంగా కృషి చే స్తున్నారు. రాష్ట్రంలో అనేక జిల్లాలలో పర్యటించారు. సౌత్ ఇండియాలో తమిళనాడు చెన్నై, మహారాష్ట్ర ముంబై, కర్ణాటక బెంగళూరు, ఆంధ్రప్రదేశ్ వి శాఖపట్నం విజయవాడ లలో పనిచేసారు. మొదట సంగారెడ్డి ఇంచార్జి గా, గ్రేటర్ హైదరాబాద్ నా యకుడిగా హైదరాబాద్ కేంద్రంగా అనేక కా ర్యక్రమాల్లో పాల్గొన్నారు. హైదరాబాద్ లో జరిగిన కులాంతర మతాంతర దండల పెళ్లిలను సమన్వయం చేశారు. రాష్ట్రంలో ఎక్కడ మూఢనమ్మకాల సంఘటనలు జరిగినా వేగంగా స్పందిస్తూ ఆయా ప్రా ంతాలకు మన సంఘం వెళ్ళేలా ప్రజలను చైతన్య పరిచేలా చేస్తున్నారు. కూకట్ పల్లిలో మ్యాజిక్ శిక్షణ పూర్తి చేసుకున్న ఆవుల మహేష్, సంఘం ఆధ్వర్యంలో జరిగిన మోకిల్లా, చేవెళ్ల రెండు శిక్షణా తరగతులను తన భుజాలపై వేసుకుని విజయవంతం చేసారు. అనేక మంది నాయకులను తయారు చేయడంలో క్రియాశీలకంగా పని చేసారు. ఆ సేవలను గుర్తించి గత సెప్టెంబర్లో ముంబైలో జరిగిన జాతీయ మహాసభలలో కేంద్ర కమిటీ సభ్యులుగా నియమితులు అయ్యారు. సంఘం నిర్మాణంలో, విస్తరణలో కార్యక్రమాల నిర్వహణలో క్రియాశీలకంగా పని చేసి ఆవుల మహేష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. వచ్చే రెండు సంవత్సరాల పాటు తాను ఈ భాధ్యతలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు డా. బైరి నరేష్ ఉ సుజాత టీచర్ లు మహేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా ఆవుల మహేష్ యాదవ్ మాట్లాడుతూ సమాజ మార్పు కోసం నిస్వార్ధంగా పనిచేస్తున్న ఒక గొప్ప సంఘంలో అత్యంత ముఖ్యమైన బాధ్యతలకు నన్ను ఎన్నుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఈ హోదాలో మరింత అంకితభావం తో అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తాను అన్నారు అన్నారు. తనపై నమ్మకంతో ఓటు వేసిన క్రియాశీలక నాయకులకు, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులకు అండగా ఉండి ప్రోత్సహిస్తున్న సంఘం వ్యవస్థాప కులకు, రాష్ట్ర అధ్యక్షులు చెక్కర్ల నీలకంఠంకు తోటి రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలో పలు ప్రజాసంఘాల వారు ఆవుల మహేష్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపారు.



## ఆలేరు నియోజకవర్గ గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తా

**▸▸ బీర్ల ఐలయ్య ▸▸ రాబోవు వేసవిలో త్రాగు సాగు నీరు ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు ▸▸ గ్రామ ప్రజల శ్రేయస్సుకై పనిచేస్తున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన సుద్దాల మాజీ కోఆప్షన్ నెంబర్ దంతూరి మల్లయ్య గౌడ్**

**ఆలేరు,మార్చి 4 (వార్త వేదిక సూర్య ) :** నవాబుపేట రిజర్వాయర్ నుండి దేవాదుల కాలువ ద్వారా సుద్దాల చెరువులోకి రావలసిన సాగునీరు మధ్యలో ఆగిపో వడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ సమస్యను గుర్తించిన ఆలేరు ఎమ్మెల్యే, తెలంగాణ ప్రభుత్వ విప్, యాదాద్రి జిల్లా డీసీసీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య వెంటనే స్పందించారు.కాలువ మార్గంలో అనంతరం శివారులో భూసంబంధిత ఇబ్బందులు ఉండటంతో నీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడింది. ఈ విషయాన్ని తెలుసుకున్న బీర్ల ఐలయ్య గారు సంబంధిత రైతుతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యను సమసిపర్చే దిశగా చర్చలు జరిపారు. రైతుల ప్రయో జనాలను దృష్టిలో ఉంచుకొని పరస్పర అవగాహనతో కాలువ నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకున్నారు.ఈ చర్యతో సుద్దాల చెరువులోకి దేవాదుల కాలువ నీరు సాఫీగా చేరేలా మార్గం సుగమమైంది. రైతులు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ తమ కృతజ్ఞతలు తెలిపారు. సాగునీటి సమస్యలు పరిష్కారం కావడంతో పంటల సాగు సక్రమంగా సాగుతుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ, చిన్న సమస్యైనా పెద్దగా తీసుకుని వెంటనే పరిష్కారం చూపడం బీర్ల ఐలయ్య గారి ప్రత్యేకతగా నిలుస్తోంది. గ్రామీణాభివృద్ధి, సాగునీటి వనరుల పరిరక్షణలో ఆయన తీసుకుంటున్న చొరవ ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతోంది.



## ఎమ్ ఎన్ ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా చెక్కర్ల నీలకంఠం



**నాగర్ కర్నూల్, మార్చి 4 (వార్త వేదిక సూర్య ) :** ఎమ్ ఎన్ ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా చెక్కర్ల నీలకంఠం ఎన్నికయ్యారు.నాగర్ కర్నూల్ జిల్లా యెత్తం గ్రామానికి చెందిన చెక్కర్ల నీలకంఠం తెలంగాణ రాష్ట్రానికి మూఢనమ్మకాల నిర్మూలన సంఘం రాష్ట్ర అద్యక్షులుగా ఎన్నికయ్యారు.ఇటీవల జరిగిన రాష్ట్ర కమిటీ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి ఐదుగురు పోటీపడగా అత్యధిక మెజారిటీతో నీలకంఠం గెలుపొందారు.గత రెండున్నర సంవత్సరాలుగా మూఢనమ్మకాల నిర్మూలన కోసం నీలకంఠం విశేషంగా కృషి చేస్తు న్నారు. రాష్ట్రంలో అనేక జిల్లాలలో పర్యటించారు. సౌ త్ ఇ ండియాలో తమిళనాడు చెన్నై, మహారాష్ట్ర ముంబై, కర్ణాటక బెంగళూరు, ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నం విజయవాడ మరియు రాయలసీమల్లోను నీలకంఠం విశేషంగా పనిచేసారు. మొదట నాగర్ కర్నూల్ జిల్లా ఇంచార్జి గా ఉండి నాగర్ జిల్లా మహాసభలను నిర్వహించారు. జిల్లాలో అనేక గ్రామాలు పర్యటించారు. ప్రకృతి దర్శనం కార్యక్రమాలు నిర్వహించారు నిర్వహించారు కులాంతర మతాంతర దండల పెళ్లిలను సమన్వయం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఎక్కడ మూఢనమ్మకాల సంఘటనలు జరిగినా వేగంగా స్పందిస్తూ ఆయా ప్రాంతాలకు వెళ్ళి ప్రజలను చైతన్య పరుస్తున్నారు. కూకట్ పల్లిలో మ్యాజిక్ శిక్షణ పూర్తి చేసుకున్న నీలకంఠం సంఘం ఆధ్వర్యంలో జరిగిన కర్నూల్, కూకట్ పల్లి, ఉండవల్లి, మోకిల్లా, చేవెళ్లలో జరిగిన శిక్షణా తరగతుల్లో క్రియాశీలకు పాత్ర పోషిస్తూ నాయకత్వం వహించారు. గత సెప్టెంబర్లో ముంబైలో జరిగిన జాతీయ మహాసభలలో కేంద్ర కమిటీ సభ్యులుగా నియమితులు అయ్యారు. సంఘం నిర్మాణంలో, విస్తరణలో కార్యక్రమాల నిర్వహణలో క్రియాశీలకంగా పని చేసి రాష్ట్ర అధ్యక్షుడు గా ఎన్నికయ్యారు. రెండు సంవత్సరాల పాటు తాను ఈ భాధ్యతలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు డా. బైరి నరేష్ సుజాత టీచర్ లు తనకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు గా ఎన్నికైన సందర్భంగా నీలకంఠం మాట్లాడుతూ మన ప్రధాన లక్ష్యం మూఢనమ్మకాలను నిర్మూలించడం ప్రజలను చైతన్యపరచడం దానికోసం మరింత అంకితభావంతో అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తాను అన్నారు తనపై నమ్మకంతో ఓటు వేసిన క్రియాశీలక నాయకులకు, అండగా ఉండి ప్రోత్సహిస్తున్న సంఘం వ్యవస్థాపకులకు నీలకంఠం కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలో పలు ప్రజాసంఘాల వారు నీలకంఠం కు శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

**నల్లగొండ టౌన్, మార్చి 4, (వార్తావేదిక సూర్య) :** నల్గొండ పట్టణం 9వ డివిజన్ గంధం వారి గూడెంలో జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలో 100 మంది విద్యార్థులకు పరీక్షల సందర్భంగా అవసరమైన పరీక్ష సామాగ్రి తో పాటు ఇంగ్లీష్ డిక్షనరీలను స్థానిక వార్డు కార్పొరేటర్ బానోతు ధీప్లా నాయక్ గారితో కలిసి ఖూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్త భాను చందర్ యాదవ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిం చారు. పరీక్షల సమయంలో అవసరమైన సామగ్రి అందించడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందు తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గీత మేడం,ఉపాధ్యాయులు వజ్జే శ్రీనివాస్ యాదవ్,చిన్నాల ఆంజనేయులు, మా ధవ రెడ్డి,ముత్తిరెడ్డి, జల్లాల జానయ్య,మంటిపెల్లి లింగయ్య,కందుల శ్రీనివాస్,చిన్నాల అంజయ్య,ఆవుల కిరణ్,చిన్నాల భాస్కర్, బోడా వంశీ,మన్నే అశోక్, చిన్నాల సాయి కుమార్, జల్లెల్ల వెంకటెష్,స్థానిక నాయకులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





Printed, Published and Owned by POLOJU SRINIVASA CHARY, and Printed at SURYA DIGITAL PRINTERS, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333, Cell:9985389183. EmailId:vaarthavedhikasurya.yadadri@gmail.com